ఈనాడు మహబూబ్‌నగర్

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు

స్వచ్ఛ గడువిక.. 4 రోజులే

- హడావుడిగా మరుగుదొడ్ల నిర్మాణాలు
- ఓడీఎఫ్ జాబితాలో ఆరు పట్టణాలు
- నాలుగు ప్రాంతాల్లో నత్తనడక



బాదేపల్లిలో హడావుడిగా సగం నిర్మించి వదిలేసిన మరుగుదొడ్డి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల పురపాలికలు.. బాదేపల్లి, అయిజ, నాగర్‌కర్నూలు, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నగర పంచాయతీలు ఉన్నాయి. స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా 2017 మే 15 నాటికి ప్రతి పట్టణాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గడువులోపు లక్ష్యం పూర్తి కాకపోవడంతో ఆగస్టు 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు పొడిగిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు. సీడీఎంఏ డైరెక్టరు టీకే శ్రీదేవి సైతం ఉమ్మడి జిల్లాలో పర్యటించి లక్ష్యం మేర ఓడీఎఫ్ పూర్తి చేయాలని అధికారుల వెంటపడ్డారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్ పురపాలిక, నాగర్‌కర్నూలు జిల్లాలోని నాలుగు నగర పంచాయతీలు లక్ష్యం చేరుకొని ముందువరసలో నిలిచాయి. వనపర్తి, గద్వాల, నారాయణపేట, అయిజ, బాదేపల్లి పుర.. నగర పంచాయతీల్లో పనులు నత్తనడకన సాగాయి. దీనిపై ఆగ్రహించిన ఉన్నతాధికారులు మూడు రోజుల కిందట లక్ష్యసాధనలో వెనుకబడ్డ అయిదు పురపాలికల్లో సాధారణ, కౌన్సిలు తీర్మానం ద్వారా చేపట్టే అభివృద్ధి పనులకు నిధులను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో నారాయణపేట మున్సిపాలిటీ గురువారానికి 100 శాతం పూర్తి చేసి ఓడీఎఫ్ పట్టణంగా ఆవిర్భవించింది. వనపర్తి, గద్వాల, అయిజ, బాదేపల్లి మాత్రం లక్ష్యానికి దూరంగా ఉన్నాయి.

మహబూబ్‌నగర్ : బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత (ఓడీఎఫ్) పట్టణాల దిశగా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పురపాలికలు, నగర పంచాయతీలు అడుగులు వేస్తున్నాయి. ఆగస్టు 15వ తేదీ నాటికి పూర్తిస్థాయి ఓడీఎఫ్ పట్టణాలుగా ప్రకటించడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని నాగర్‌కర్నూలు, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నగర పంచాయతీలు లక్ష్యం సత్వరం పూర్తి చేసుకొని ఉమ్మడి జిల్లాలోనే మొదటిస్థానంలో నిలిచాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో నారాయణపేట పురపాలిక లక్ష్యం మేర పనులను గురువారంతో పూర్తి చేసింది. అధికారులు ఈ పురపాలికను ఓడీఎఫ్‌గా ప్రకటించాల్సి ఉంది. మహబూబ్‌నగర్ పురపాలికలో మరో 250 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయితే ఇది కూడా ఓడీఎఫ్ పరిధిలోకి రానుంది. ఈ పనులను రెండు మూడు రోజుల్లో పూర్తి చేయనున్నారు. వనపర్తి పురపాలికలో మరో 166 మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉంది. గద్వాల పురపాలిక, అయిజ నగర పంచాయతీలు ఓడీఎఫ్ లక్ష్యం చేరుకోవడంలో వెనుకబడి ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీలోపు లక్ష్యాలను పూర్తి చేయాలని చెప్పడంతో ప్రారంభంలో మందకొడిగా ఉన్న మూడు నాలుగు పట్టణాలు మినహా మిగతావన్నీ ఓడీఎఫ్ జాబితాలో చేరుతున్నాయి.

అధికారుల నిర్లక్ష్యం : గద్వాల పురపాలికలో ఓడీఎఫ్ పనులు మరీ నత్తనడకన సాగుతున్నాయి. 1,677 మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యం కాగా.. ఇప్పటివరకు 1,400 కూడా పూర్తి చేయలేదు. ఈ మున్సిపాలిటీకి పూర్తిస్థాయి కమిషనరు లేకపోవడం, కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం వెరసి

..మిగతా 3లో

ఉమ్మడి పాలమూరు జిల్లా పురపాలికలు, నగర పంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఇలా..

పురపాలికలు	లక్ష్యం	పూర్తయినవి	పెండింగులో
మహబూబ్‌నగర్	8,250	8,000	250
నారాయణపేట	1,401	1,401	0
వనపర్తి	1,255	1,089	166
గద్వాల	1,677	1,372	305
నగర పంచాయతీలు			
నాగర్‌కర్నూలు	588	588	0
కల్వకుర్తి	780	780	0
అచ్చంపేట	564	564	0
కొల్లాపూర్	1,592	1,592	0
అయిజ	1,784	1,395	389
బాదేపల్లి	1,027	800	227



సమీకృత భవన నిర్మాణానికి గుర్తించిన స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్అండ్‌బీ అధికారులు

సమీకృతం వైపు వడివడిగా అడుగులు

- స్థల సేకరణ కొలిక్కి వచ్చినట్లే
- రూ.100 కోట్లతో నిర్మించనున్న భవన నమూనా సిద్ధం

న్యూస్‌టుడే, కలెక్టరేట్

జిల్లా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కానున్నాయి. గ్రామాలు, మండలాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు తక్కువ సమయంలో ఎక్కువ పౌర సేవలు అందేలా ఒకే సముదాయంలో అన్ని ప్రభుత్వ శాఖలు ఉండేలా సమీకృత ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణానికి కసరత్తు వేగవంతం అయింది. జిల్లా కేంద్రానికి సమీపంలోని పాలకొండ సర్వే నంబరు 279లో ఈ సమీకృత భవనం (ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్) నిర్మించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందించింది. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా భవన సముదాయ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూమిని మహబూబ్‌నగర్ అర్బన్ మండల తహశీల్దారు

..మిగతా 3లో

అయ్యో.. నయన





జనరల్ ఆస్పత్రి కంటి విభాగంలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న మహిళలు

- అవగాహనలోపంతో కంటి సమస్యలపై పట్టింపు లేదు
- పింఛన్ పోతుందనీ ఇబ్బంది భరిస్తున్నవారూ ఉన్నారు
- పెరుగుతున్న బాధితుల సంఖ్య
- కంటి వెలుగు ద్వారా మార్పునకు చర్యలు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం అంటారు.. కాని అవగాహన లేమి.. పేదరికం కొందరిని అలాంటి నయనాల సమస్యనే పట్టించుకోకుండా చేస్తోంది.. ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ నిలిచిపోతుందని కొందరు.. కుటుంబ సభ్యుల సహకారం లేక మరికొందరు... కంటి సమస్యలపై అవగాహన లేక ఇంకొందరు పట్టించుకోవడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో కంటి సమస్యలను సరి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.. గ్రామాలను ఎంపిక చేసుకొని ఆయా గ్రామాల్లో సమగ్రంగా సర్వే చేసి కంటి సమస్యలతో ఉన్నవారికి అవసరమైన వైద్య సేవలతోపాటు శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమం అమలుకు ముందు సక్షమ్ సేవ అనే సంస్థ మహబూబ్‌నగర్.. నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఇంటింటి సర్వే నిర్వహించగా.. కంటి సమస్యలపై ప్రజల్లో గూడుకట్టుకున్న అనుమానాలు, నిర్లక్ష్యం తేటతెల్లమైంది..

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో కంటి సమస్యలు అధికంగా ఉన్న విషయం గుర్తించిన ప్రభుత్వం, సక్షమ్ సేవా సంస్థలు జిల్లాలో ఎక్కువ గ్రామాలను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 525 గ్రామ పంచాయతీలను ఎంపిక చేయగా 225 గ్రామాలు కేవలం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో సేవా సంస్థకు సంబంధించిన సభ్యులు ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. సభ్యులు పరిశీలించిన ఇళ్లు, దాని నంబరు, అందులోని కుటుంబసభ్యులు, ఆధార్ వివరాలు, వారి ఇంట్లో ఎవరికైనా కంటి సమస్యలు ఉన్నాయా? అని పరిశీలన చేస్తారు. ఎవరికైనా కంటి సమస్యలు ఉంటే సమీపంలోని

..మిగతా 3లో

- జిల్లా : మహబూబ్‌నగర్
- సర్వే చేసిన గ్రామాలు : 74
- సర్వే చేసిన కుటుంబాలు : 27,930
- సర్వే చేసిన ప్రజలు..: 68,620
- కంటి సమస్యలు ఉందని గుర్తింపు : 2,074
- శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించింది : 422
- శస్త్రచికిత్సలు చేయించుకున్నవారు : 166

- జిల్లా : నాగర్‌కర్నూల్
- సర్వే నిర్వహించిన గ్రామాలు : 84
- సర్వే చేసిన కుటుంబాలు : 18,852
- సర్వే చేసిన ప్రజలు : 42,550
- కంటి సమస్యలు ఉందని గుర్తింపు : 2,116
- శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అర్హత కలిగినవారు : 576
- శస్త్రచికిత్సలు చేసుకున్నవారు : 184

నిరుపేదలకు రేషన్ అవస్థలు

7లో..



కొత్త బంగారులోకం..
తొలి అడుగు కీలకం


8,9..

రుబెల్లాపై కనిపించని సన్నద్ధత!

15లో..

పాలమూరు నీళ్లకు గండికొడితే సహించేది లేదు : నాగం

తిమ్మాజిపేట, న్యూస్‌టుడే : పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ఇస్తామన్న నీటిని పాలమూరు జిల్లాకు అందివ్వకుంటే సహించేది లేదని భారతీయ జనతా పార్టీ (భాజపా) జాతీయ కార్యవర్గ సభ్యుడు డా. నాగం జనార్దన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం నాగర్‌కర్నూలు జిల్లా తిమ్మాజిపేటలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 36 లక్షల ఎకరాలు సాగుకు అనుకూలమైన భూములున్నాయని, వాటిలో 17 లక్షల ఎకరాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు ఇస్తోందని, మిగతా భూముల్లో ఏం చేయాలో స్పష్టం చేయాలన్నారు. పాలమూరు జిల్లాలో ఆయకట్టు తగ్గించి, నీటిని ఇతర జిల్లాలకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, తన బొందిలో ప్రాణమున్నంత వరకు ఇక్కడి భూములు తడపకుండా నీటిని ఇతర ప్రాంతాలకు తరలనివ్వబోనని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల పేరిట ఒండ్రు మట్టిని మింగుతున్నారని తెరాస నాయకులపై తీవ్ర ఆరోపణలు చేశారు. మల్లన్న సాగర్ కింద కోల్పోయిన భూములకు ఎకరాకు రూ. 12 లక్షలు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కోల్పోయిన భూములకు రూ. 3.50 లక్షలు ఇస్తారా? అని ప్రశ్నించారు. గ్రామ సభలు నిర్వహించి భూములకు ధరలు నిర్ణయించాల్సి ఉండగా.. గుత్తేదారులు ఏర్పాటు చేసుకున్న శిబిరాల వద్ద ధరలు నిర్ణయిస్తారా? అంటూ మండిపడ్డారు. తాను ఏనాడూ ప్రాజెక్టులను ఆపలేదని, కేవలం అవినీతిని ఆపాలని పేర్కొన్నారు. భాజపా కార్యకర్త ప్రతిఒక్కరు రైతులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. వారి కోసం సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. దర్జాగా కార్లలో వచ్చే తెరాస నాయకులకు భయపడవద్దని, పేద ప్రజలు మన వెంట ఉన్నారని చెప్పారు. వారికి సేవ చేసేందుకు ఏమాత్రం వెనకాడవద్దని ధైర్యం చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం వసూళ్ల రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ మాటలు కేవలం ప్రజలను బోల్తా కొట్టించేవి అభివర్ణించారు. రెండు పడక గదుల ఇళ్లు, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య ఉత్తిమాటలే అయ్యాయని ఎద్దేవా చేశారు. సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షుడు నాగం శశిధర్‌రెడ్డి, కోశాధికారి వేణుగోపాల్, నాయకులు హర్యా నాయక్, మల్లయ్య గౌడ్, గిరిజా శంకర్, శ్రీనివాస్ యాదవ్, బాల్‌రెడ్డి, సుధాకర్, కాశన్న, అర్థం రవి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేటలో మాట్లాడుతున్న నాగం జనార్దన్‌రెడ్డి

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 335/- చిల్లర ధర రూ॥ 3.95 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 61/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Green Honda Offering Exchange Cars for Sale @ Reasonable Price, Tata Indica Vista-2009 Model, and Honda Demo Cars available for Sale for more details Contact: 9100034092

2013 Model Eicher 10.95 Poultry cages గల లారీ అమ్మకమునకు కలదు, Cell: 9440391169, జడ్చర్ల.

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ అన్వయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చెసై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. ✆ 07338784267, 09790852975.

పేపర్ ప్లేట్స్ టీకప్స్ గ్లాస్ మీ ఇంటివద్దనే తయారు చేస్తూ అదనంగా సంపాదించండి. ముడిసరుకులు ట్రాన్స్‌పోర్ట్ ఫ్రీ. 5 Years అగ్రిమెంట్. సెల్: 91214 16674.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యేవి కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 84668 78284.

FINANCIAL SERVICES

WANTED

New Launching-Wanted Investors For Our online Projects. Excellent Returns Directly To Your Account Every Week. Ph :9885627405

HEALTH CARE

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలకల దివ్య ఔషదం నరాలకు శక్తి కలిగించి ధృడత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడిన వారు సైతం. 9989274075/9030102200.

UNANI

పురుషుల బలహీనతలు లింగము చిన్నదగుట, వంకరఅగుట, శీఘ్రస్ఖలనం వ్యాధులకు చికిత్స చేయబడును. రహతేసహత్ శఫాఖాన్, భూత్పూర్ రోడ్ మ.నగర్: 9948207009.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుటలేదు



శ్రీ భీంషప్ప సాబన్న బోయిని
67 సం॥లు.
గ్రా॥ ఎడ్లాపూర్ (గుర్మిటల్)
యాద్గిర్ (తా॥ & జిల్లా) (కర్ణాటక)

తేది: 19.07.2017 రోజు ఎడ్లాపూర్ గ్రామంలోని తమ ఇంటి నుంచి వెళ్ళిపోయి ఇంతవరకు కనిపించుట లేదు. తెలిసినవారు ఈ క్రింది చిరునామాకు తెలిపితే తగిన పారితోషికం ఇవ్వబడును.

09901097779
07760876669

REAL ESTATE

PLOT FOR SALE

బెంగుళూరు హైవే ఫేసింగ్ @ షాద్‌నగర్ ఫ్యూచర్ స్మార్ట్ సిటీకు అతి సమీపంలో DTCP అప్రూవుడ్ వెంచర్‌లో అతి తక్కువ ధరకే ఫ్లాట్ సొంతం చేసుకునే సువర్ణ అవకాశం. ✆ 9533612357.

JOBS

URGENT Req: Sales Managers in Star Health Ins. Co. Your area wise. Good Salary+ Incentives. ✆ 7799558844/ 7799323478.

తస్య ఇండస్ట్రీస్ ఇండియా వ్యవసాయ విభాగం నందు పనిచేయుటకు కంపనీ అడ్వైజర్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ 1to3 సం॥రాల మార్కెటింగ్ అనుభవం గలవారు సంప్ర: మహబూబ్‌నగర్. సెల్: 7997950042/45/44/49.

"డైరెక్టుజాబ్" నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000 - 16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా/ లేకున్నా 9966310431/ 9010137634.

మ.నగర్ జిల్లాలో 10th to Degree చదివి ఖాళీగా ఉన్న 39 మంది (స్త్రీ/పు)లకు మా సంస్థ యందు ఉద్యోగ అవకాశం, జీ. 9600+4000 TA+DA+ ఫ్రీరూం, సింధు ప్రమోషన్స్, పద్మావతి కాలనీ, హిమాలయ రెస్టారెంట్ దగ్గర 9963280512.

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థనందు మార్కెటింగ్ కొరకు అసోసియేట్స్, లీడర్స్ M/F అనుభవానికి ప్రాధాన్యత ఇవ్వబడును. షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా. Ph: 9121648433

వెంకటాచారి చిల్డ్రన్స్ హాస్పిటల్స్ నందు పనిచేయుటకు NICU, PICUలో అనుభవం కలిగిన నర్సింగ్ స్టాఫ్ మరియు X-Ray lab టెక్నీషియన్ కావలెను, సంప్ర: రాజేంద్రనగర్, మ.నగర్ Cont: 9502114696, 9959912169.

నాగర్‌కర్నూల్ జిల్లాలోని హరిత ఆర్గానిక్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను, అర్హత ఇంటర్/ ఏదేని డిగ్రి ఆసక్తిగలవారు పూర్తి Bio-dataతో సంప్రదించండి. ✆ 9010015056.

మంచి ఉద్యోగ అవకాశాలున్న గ్రేడ్ III లైబ్రేరియన్‌గా ఉద్యోగము పొందుటకు Clisc కోర్సుకై ధరఖాస్తు ఫీజు కట్టి చేరుటకు చివరి తేది:12.08.2017 ఇంటర్ ఆపై విద్యా అర్హతలు ఉన్నవారు అర్హులు, వివరాలకు డైరెక్టర్ జ్ఞానసాయి కాలేజి ఆఫ్ లైబ్రేరియన్, జడ్చర్ల, PH: 9849336556.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

హరిత ఆర్గానిక్ కంపెని బ్రాంచి మల్దకల్ మం.లో ప్రారంభించబనది. ఈ కంపెని యందు మార్కెటింగ్ చేయుటకు ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను, సంప్ర: సెల్: 9705265935, 9652327593.

శ్రీపాండురంగా మెగా ఐస్ పార్లర్ పాలకొల్లులో పనిచేయుటకు బాయ్స్/గర్ల్స్ కావలెను. భోజనం + టిఫిన్ + రూమ్ ఫ్రీ. విద్యార్హత అవసరం లేదు. ప॥గో॥జిల్లా. సెల్: 93466 21376.

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

SWAS సంస్థ నందు జాబ్ చేయుటకు స్త్రీ/పు లు కావలెను. వయస్సు: 20-35 సం॥లోపు. Q : డిగ్రీ, జీ : Rs. 10,000/-. సంప్ర : 8790549373, 8790549779.

శంషాబాద్ ఏయిర్‌పోర్ట్ (Orion PVT Ltd) నందు పనిచేయుటకు ట్రాలీ ఆపరేటర్స్ కావలెను, అర్హత 7th to ఇంటర్ జీతం+ OTలు కలవు, వివరలాలకు సంప్ర: 9133154411, 9133151177.

Wanted Lady teachers to teach Nursery to 7th Class all Subjects in E/M School fluence English is must Qly: Degree, TTC, B.Ed Vill& Mon Bhoothpur, MBNR Dist. cell:9502900116.

Atrarich కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్‌గా part/ Full time పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు కావలెను, చదువు లేదా అనుభవం అవసరం లేదు, కావలసిన వారు సంప్ర: 7673925654, 9492766788.

FACULTY / TEACHERS

Wanted teachers with Excellent communication skills& Experience for all subjects from Nursery to VII (lady teachers only) Universal central school Mettugadda, M.nagar 08542-270520, 9848228013.

Wanted teachers to teach for 1 to 5th Class Eng. Sci & Social Padmalaya School E/M Srinivasa colony Mahabubnagar, 9441725960.

DRIVERS

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

JP వాటర్ ప్లాంట్ నందు 3 వీలర్ ప్లాంట్ బండికి, 4 వీలర్ వాటర్ బండి, టాక్సీ బ్యాచ్ నంబర్‌కు డ్రైవర్స్ కావలెను. అడ్రస్ Welcome Sanitary Shop, Cont. 9396310404, 9642288063

COLOUR AD
5 Lines - Rs. 230/-
Extra Line - Rs. 45/-
BLACK & WHITE AD
5 Lines - Rs. 195/-
Extra Line - Rs. 40/-
(GST Extra)
CONTACT
9652885847

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



పాలెం వ్యవసాయ కళాశాల డీన్‌గా జోసెఫ్

పాలెం (బిజినేపల్లి), న్యూస్‌టుడే : పాలెంలోని వ్యవసాయ బీఎస్సీ కళాశాల అసోసియేట్ డీన్‌గా జోసెఫ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్న ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ వెంకటరమణ నుంచి బాధ్యతలు తీసుకొన్నారు. రుద్రూర్‌లో రీసెర్చ్ హెడ్‌గా పని చేస్తున్న జోసెఫ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విద్యార్థులతో సమావేశమయ్యారు. కళాశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా కృషి చేస్తానని, అంతా క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. డీన్ జోసెఫ్‌కు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

ఆశ్రమ పాఠశాలల్లో మెరుగైన బోధనకు కృషి

డీటీడీవో మంగ్యానాయక్

నార్లాపూర్(కొల్లాపూరు) : చెంచు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడానికి కృషి చేయాలని డీటీడబ్ల్యూవో మంగ్యానాయక్ ఉపాధ్యాయులను ఆదేశించారు. తెలుగుతోపాటు ఆంగ్లం, హిందీ తదితర పాఠ్యాంశాలను బోధించాలన్నారు. గురువారం సాయంత్రం ఆయన నార్లాపూర్, మొలచింతలపల్లి ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. విద్యా బోధన, భోజనం, వసతి తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో సీఆర్టీలను నియమించామని, ఎస్జీటీ కేటగిరిలో సీఆర్టీల నియామకానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొల్లాపూర్‌లోని ఎస్టీ బాలుర కళాశాలలకు వసతిగృహం మంజూరైందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పీజీ కళాశాలల విద్యార్థుల వసతి కోసం ఈ వసతిగృహం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ స్థలం కేటాయిస్తే రూ. 1.75 కోట్లతో పక్కా భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు చదువులో రాణించే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని, పనిచేయని వారిపై చర్యలు తప్పవని డీటీడబ్ల్యూవో హెచ్చరించారు.

డప్పుల దరువుతో దద్దరిల్లిన కలెక్టరేట్

వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ ముట్టడి


కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆందోళన

కలెక్టరేట్, న్యూస్‌టుడే : డప్పుల దరువుతో కలెక్టరేట్ దద్దరిల్లింది.. ఎస్సీలను వర్గీకరించి పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలంటూ గురువారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కేంద్రంలో డప్పుల దరువేసుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ కూడలిలో బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్యమాదిగ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వర్గీకరణకు సానుకూలంగా ఉన్న కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా తమ గోడు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిని జిల్లా రెవెన్యూ అధికారి కె.వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి ఆర్.బాబురావుమాదిగ, నాయకులు గుడిసె వెంకటయ్య, పోలెబాలయ్య, కంతి ఖాదరయ్య, శ్రీరాములు మాదిగ, డంగు అంజనేయులు, సి.లక్ష్మయ్య, రాములు, నర్సింహులు, శివరాములు, నీలప్ప, శ్రీనివాసులు, కె.తిరుమలయ్య, విజయ్‌చంద్ర పాల్గొన్నారు.

జిల్లా బీసీ సంక్షేమాధికారిగా విద్యాసాగర్

బాధ్యతలను అప్పగించిన డీఆర్వో వెంకటేశ్వర్లు


డీఆర్వో వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమశాఖ నూతన జిల్లా అధికారి విద్యా సాగర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

పాలమూరు, న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ జిల్లా అధికారిగా విద్యాసాగర్ బాధ్యతలను స్వీకరించారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డలో ఉన్న బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో కొత్త అధికారికి బాధ్యతలను అప్పగిస్తూ, ఇన్‌ఛార్జి బాధ్యతలను నిర్వహిస్తున్న డీఆర్వో వెంకటేశ్వర్లుకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా బీసీ సహాయ సంక్షేమాధికారిగా ఉన్న విద్యాసాగర్‌కు జిల్లా బీసీ సంక్షేమాధికారిగా రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. దీంతో ఆయన బాధ్యతలను స్వీకరించారు. బీసీ సంక్షేమశాఖ జిల్లా సహాయ అధికారి నిర్మల దేవి, బీసీ గురుకులాల కన్వీనర్ విజయ్‌కుమార్, బీసీ ఆధ్యయన కేంద్రం నిర్వహకుడు మహేష్, ముస్తాఫా, శివ, తదితరులు పాల్గొన్నారు.

సమీకృతం వైపు వడివడిగా అడుగులు


రూ.100 కోట్లతో నిర్మించనున్న భవనం నమూనా

(మొదటిపేజీ తరవాయి) కార్యాలయ అధికారులు గుర్తించి.. రోడ్లు, భవనాల శాఖ అధికారులకు అప్పగించారు. ఆ ప్రాంతంలోనే సమీకృత ప్రభుత్వ అధికారుల భవన సముదాయం నిర్మించేందుకు అధికారులు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్థల సేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయగా.. సమీకృత ప్రభుత్వ అధికారుల భవన సముదాయం ఆకృతి రూపకల్పన చేయించారు. నిర్మాణం ప్రారంభించిన నాటినుంచి ఏడాది లోపే పూర్తి చేయాలని యంత్రాంగం నిర్ణయించింది.

రాష్ట్ర అధికారుల పర్యటనతో వేగం : జులై 19న రోడ్లు, భవనాల శాఖ రాష్ట్ర ఈఎన్‌సీ గణపతిరెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ అధికార వాస్తు సలహాదారు సుధాకర్‌తేజ జిల్లాను సందర్శించి కలెక్టరేట్‌లో ప్రభుత్వ అధికారుల సమీకృత భవన సముదాయం నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేశారు. ఈ స్థలం అంత అనువుగా లేదని జిల్లా అధికారులకు సూచించడంతో కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సమీకృత భవన సముదాయానికి అవసరమైన స్థలం పరిశీలించాలని మహబూబ్‌నగర్ అర్బన్ మండల తహశీల్దారు, రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలోనే జిల్లా కేంద్రానికి సమీపంలోని డ్వామా కార్యాలయం, పాలకొండ, దివిటిపల్లి తదితర ప్రాంతాల్లో స్థలం ఉందని నివేదించగా.. చివరకు పాలకొండలోని సర్వే నంబరు 279ను అధికారులు ప్రతిపాదించారు.

ఒకేచోట అన్ని కార్యాలయాలు : పోలీసు, అగ్నిమాపక కేంద్ర కార్యాలయాలు మినహాయించి అన్ని కార్యాలయాలు సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల్లో ఉండేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. సీఎం, మంత్రులు వచ్చినప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా సమావేశ మందిరాలు, వెయ్యి మంది కూర్చునేలా వీడియో కాన్ఫరెన్స్ హాల్, క్యాంటిన్‌లను నిర్మించనున్నారు. కలెక్టరేట్‌లో భారీ పార్కింగ్‌తో పాటు హెలిప్యాడ్ ఏర్పాటు చేస్తారు. సమీకృత భవనంలోనే కలెక్టరేట్‌కు సమీపంలోనే కలెక్టర్, సంయుక్త కలెక్టర్, డీఆర్వో నివాస గృహాలను నిర్మిస్తారు. అధికారులకు కూడా కలెక్టరేట్ సమీపంలోనే ప్రభుత్వం నివాస గృహాలు నిర్మించేలా రూపకల్పన చేశారు. కలెక్టర్ నివాస గృహాన్ని ఆరువేల చదరపు అడుగులు, జిల్లా సంయుక్త కలెక్టర్‌కు 3వేల చదరపు అడుగులు, డీఆర్‌డీవోకు 250 చ.అ. ఇతర అధికారుల నివాస గృహాలను 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్నారు.

1.5 లక్షల చదరపు అడుగు విస్తీర్ణంలో.. : జిల్లా కలెక్టరేట్‌ను 1.5 లక్షల చదరపు అడుగు విస్తీర్ణంలో.. రూ.50 కోట్ల నుంచి రూ.100కోట్లు వెచ్చించి మూడు అంతస్తులు నిర్మిస్తారు. మిగతా అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, సమావేశ మందిరాలు, బ్యాంకు, మీ సేవ, ఏటీఎం, క్యాంటిన్, విద్యుత్తు కేంద్రం, పార్కింగ్ వంటి అనేక రకాల సౌకర్యాలతో నిర్మాణం జరగనుంది. పచ్చదనం ఉట్టిపడేలా పచ్చని చెట్లు, గడ్డిని పెంచనున్నారు. జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ శాఖలు కలిపి 70 వరకు ఉంటాయి. ఒక్కో శాఖ కార్యాలయం ఒక్కో చోట ఉంది. దీంతో వివిధ పనులపై వచ్చేవారు అన్ని వైపులా తిరగకుండా ఒకే గొడుగు కింద ప్రభుత్వ సేవలు అందిస్తే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. ఒకేచోట అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఉండేలా సమీకృత ప్రభుత్వ కార్యాలయాల భవన సముదాయం నిర్మాణం చేపట్టనున్నారు.

మొదట్లో కొంత ఇబ్బంది : జిల్లా కలెక్టరేట్‌ను నూతనంగా నిర్మించనున్న జిల్లా అధికారుల సమీకృత భవన నిర్మాణంలోకి మార్చితే మొదట్లో ప్రజలకు కొంత ఇబ్బంది కానుంది. ప్రస్తుత కలెక్టరేట్ బస్టాండు, రైల్వే స్టేషన్, ఆసుపత్రి, పట్టణానికి నడిబొడ్డున ఉండటంతో వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు కలెక్టరేట్‌లో అధికారులను కలిసి అనంతరం తమ సొంత పనులు చేసుకుని వెళ్లేవారు. ప్రస్తుతం జిల్లా కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో నిర్మించనుండటంతో మొదట్లో కొంత ఇబ్బందిగా అన్పించినా.. వలయరహదారి వచ్చాక అన్నీ రకాల ఇబ్బందులు తీరనున్నాయని అధికారులు అంటున్నారు.

కార్యాలయ భవనాలకు తీరనున్న ఇబ్బందులు : జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ జిల్లా సహాయ సంచాకులు, ఎస్సీ, బీసీ, మైనారిటీ సంక్షేమ కార్యాలయాలు, ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం, డీఆర్‌డీవో కార్యాలయాలున్న భవనం శిథిలావస్థకు చేరుకుంది. కొన్ని ప్రధాన కార్యాలయాలు పట్టణంలో అద్దె గృహాల్లో కూడా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వీటన్నింటికీ సమీకృత భవన సముదాయంలో స్థలం కల్పించేందుకు యోచిస్తున్నారు. చాలా ప్రభుత్వ కార్యాలయాలు అసౌకర్యాల మధ్యే కొనసాగుతున్నాయి. ప్రజలు వివిధ పనులపై అన్ని కార్యాలయాలకు తిరగాల్సి వస్తుంది. సమీకృత కలెక్టరేట్‌తో ఇలాంటి కష్టాలు తప్పనున్నాయి.

పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు : ప్రభుత్వ కార్యాలయ సమీకృత భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ విష్ణుముకుంద్, ఈఈ చిన్నపుల్లదాస్, డిప్యూటీ ఈఈ రాజ్‌మోహన్, ఏఈఈ ప్రశాంత్‌రెడ్డితో కలిసి ప్రణాళికలు రూపొందించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఆర్డీవో వి.లక్ష్మీనారాయణ, అర్బన్ మండల తహశీల్దారు ఎంపీ.ప్రభాకర్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అయ్యో.. నయనం



కంటికి సంబందించి అవగాహన కల్పించే బోర్డు

(మొదటిపేజీ తరవాయి) ఆస్పత్రులకు వైద్య సేవల నిమిత్తం పంపిస్తారు. లేదా ఆయా తేదీల్లో సమీప మండల కేంద్రాల్లో నిర్వహించే నేత్ర వైద్య శిబిరాలకు హాజరయ్యే విధంగా చూస్తారు. మొత్తంగా ఆరు నెలలపాటు కేవలం కంటి సమస్యలపైనే సంస్థ ప్రతినిధులతో పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పని చేయబోతున్నారు.

ఉచితంగానే సేవలు : చాలామందికి శస్త్రచికిత్సలు చేయించుకోవడం ఆర్థిక భారంగా భావిస్తుంటారు. మరికొందరు ఈ సమయంలో ఎందుకులే అని నిర్లక్ష్యం చేస్తుంటారు. కాని ఒక్క రూపాయి ఖర్చు లేకుండానే కంటికి సంబంధించిన శస్త్రచికిత్సలు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. కాటరాక్టు శస్త్ర చికిత్సలు జిల్లాలోని ఆస్పత్రుల్లోనే జరుగుతాయి. రెటినా, కార్నియాకు సంబంధించిన శస్త్రచికిత్సలు మాత్రం హైదరాబాద్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేస్తారు. రవాణా ఖర్చులు సైతం ఉండవు. అధికారులే వాహనంలో తీసుకెళ్లి శస్త్రచికిత్స నిర్వహించి తరవాత వారే వాహనంలో తీసుకువచ్చి ఇంటి వద్ద దింపి వెళ్తారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కంటి చూపును బాగుచేసుకునే అవకాశం ఉంది.

అందరి భాగస్వామ్యం : జిల్లాలో అంధత్వ నివారణ ప్రక్రియ చేపట్టాలంటే ఒక్క సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సాధ్యం కాదని అధికారులు గుర్తించారు. దీంతో అందరిని భాగస్వాములు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తున్నారు. ఈ మేరకు త్వరలోనే జిల్లాస్థాయిలో అధికారులు సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వారికి అవగాహన కల్పిస్తారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారి వివరాలను గ్రామాల్లోకి వచ్చే సంస్థ ప్రతినిధులకు ఇచ్చే విధంగా అవగాహన కల్పించబోతున్నారు.

శస్త్రచికిత్సలకు వెనుకంజకు సర్వేలో గుర్తించిన కారణాలు

- కంటి సమస్యలతో చాలామంది పింఛన్ తీసుకుంటున్నారు. ఏడాదికి ఒకసారి పరీక్షలు నిర్వహించి చూపు పరిస్థితికి అనుగుణంగా సదరం ధ్రువపత్రాలు ఇస్తారు. ఈ నేపథ్యంలో కంటి చూపు బాగైతే ప్రతి నెలా వచ్చే పింఛన్ రాదని ఆందోళన చెందుతున్నారు.
- ఆర్థికభారంగా జనం భావిస్తున్నారు. శస్త్రచికిత్స చేయించుకోవడానికి వెళ్తున్న వ్యక్తి వెంట కనీసం ఒకరు ఉండాలి. వారికి సైతం కూలీ పనులు పోతాయి. ఫలితంగా కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందనే భావన ఉంది.
- వయసు పైబడిన వారిని ఈ వయస్సులో అవసరమా? అని చుట్టుపక్కలవారు అంటుండడంతో వారు సైతం కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేస్తున్నారు.
- చాలామందికి కంటి సమస్యలపై అవగాహన లేకపోవడం, ఇంకా ఎక్కువైతే చూద్దాం అన్న ఆలోచనలోనూ ఉన్నారు.
- రవాణ సౌకర్యం సరిగ్గా లేకపోవడం కూడా ఒక కారణం.
- చాలామందికి శస్త్రచికిత్స చేయించుకోవాలన్నా, వైద్యసేవలు పొందాలన్నా భయం ఉండడంతో కంటి సమస్యలపై వైద్యుల వద్దకు వెళ్లడం లేదు.



మంచి కార్యక్రమం : జిల్లాలో అంధత్వ నివారణ కోసం తెస్తున్న కార్యక్రమం బాగుంది. ఇంటింటి సర్వే నిర్వహించి సదరు ఇంట్లో కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తిస్తారు. వారికి వైద్యసేవలు అవసరమైతే శిబిరంలో అందజేస్తారు. శస్త్రచికిత్సలు అవసరమైతే ఉచితంగానే ఆస్పత్రులకు తీసుకెళ్లి చేసి పంపిస్తారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ నెల 29న అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి కార్యక్రమంపై అవగాహన కల్పిస్తాం. తరవాత ఎంపిక చేసిన గ్రామాల్లో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తాం.

- డా.హరిశ్చంద్రారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

స్వచ్ఛ గడువిక.. 4 రోజులే

(మొదటిపేజీ తరవాయి) ఓడీఎఫ్ లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. ప్రధానంగా ఇసుక సమస్య, ఇంజినీరింగు అధికారుల సహకారం లేకపోవడమే గద్వాలలో వెనుకబాటుకు కారణమని చెబుతున్నారు. బాదేపల్లిలోనూ పూర్తిస్థాయిలో ఓడీఎఫ్ పనులు చేయకపోవడానికి అక్కడి అధికారుల నిర్లక్ష్యమే కారణమని స్పష్టంగా కనబడుతుతోంది. దీనికితోడు నిర్మాణదారులకు నిధులు సకాలంలో అందించకపోవడంతో అటు భవన నిర్మాణ కార్మికులు, ఇంటి యజమానులు ముందుకు రాలేదు. ఈ నగర పంచాయతీకి నిధుల వాడకం నిలిపివేయడంతో బుధ, గురువారాల్లో అక్కడక్కడా కొన్ని మరుగుదొడ్ల నిర్మాణపనులు చేపట్టారు. అయిజలో కూడా అధికారుల ప్రచారం లోపించింది. దీంతో ప్రజలు ఆసక్తి కనబరచలేదు. ఇక్కడ కూడా నగర పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. వనపర్తిలో ప్రారంభంలో పనులు నత్తనడకన సాగినా ప్రస్తుతం ఈ పురపాలిక లక్ష్యానికి చేరువలో ఉంది.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	77–00	78–00
రిటైల్	91–00	93–00
డ్రెస్డ్	127–00	135–00
స్కిన్‌లెస్	150–00	158–00



ఏడాది అవుతోంది : మేము మరుగుదొడ్డికి దరఖాస్తు చేసుకొని ఏడాది అవుతోంది. అధికారులు నిర్మాణానికి ముందుకు రాలేదు. గురువారం మేస్త్రీ వచ్చి హడావుడిగా మరుగుదొడ్డి నిర్మాణం చేస్తున్నాడు. సంవత్సర కాలంగా అడుగుతున్నా పట్టించుకోని అధికారులు ఒక్కరోజులోనే మరుగుదొడ్డి నిర్మించేలా కార్మికులను ఏర్పాటు చేశారు.

- లక్ష్మమ్మ, బాదేపల్లి



డబ్బులు ఇవ్వలేదు : మరుగుదొడ్లకు కావాల్సిన సామగ్రిని అందించారు. కూలీ డబ్బులు ఇవ్వడం లేదు. దీంతో పనులు ఆపాల్సి వచ్చింది. అధికారులు డబ్బు ఇస్తామని చెప్పడంతో రెండు రోజులుగా పనులు చేస్తున్నాం. ప్రస్తుతం పాతబజారులో మరుగుదొడ్లను నిర్మిస్తున్నాం.

- గోపాల్, బాదేపల్లి



ఇంటింటికి తిరిగి ప్రచారం చేశాం : ఓడీఎఫ్‌లో భాగంగా ఇంటింటికి వెళ్లి మరుగుదొడ్ల ప్రాధాన్యంపై ప్రచారం చేశాం. నగర పంచాయతీ పరిధిలో నాలుగు నెలలుగా ఈ ప్రక్రియ కొనసాగింది. మరుగుదొడ్ల నిర్మాణం చేసుకుంటేనే నల్లాల కనెక్షన్లు కొనసాగిస్తామని చెప్పాం. ప్రజలను ఒప్పించి కొల్లాపూర్ పట్టణంలో లక్ష్యం మేరకు మరుగుదొడ్లను నిర్మించాం.

- రామలింగం, కమిషనర్, కొల్లాపూర్ నగర పంచాయతీ

నారాయణపేట

ఆర్థిక స్వాలంబన సాధించాలి

ధన్వాడ : ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ఆర్థిక స్వాలంభన సాధించాలని ధన్వాడ జడ్పీటీసీ కవిత సారా తయారిని మానుకున్న కుటుంబాలకు సూచించారు. గురువారం కొండాపూర్‌లో పాదరక్షక దుకాణాన్ని ప్రారంభించిన ఆమె అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎక్సైజ్ శాఖ సహకారంతో ఈ దుకాణాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమణన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీంరెడ్డి, కారోబార్ బాలప్ప, ఎక్సైజ్, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే

కోటకొండ(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : మండలంలోని రైతులకు సంబంధించిన భూ వివరాలను పూర్తిస్థాయిలో తెలుసుకోవడంతో పాటు తప్పులను సరిచేసేందుకు రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వేచేపట్టారు. కోటకొండ, బోయిన్‌పల్లి, సింగారం గ్రామాల్లో అధికారులు రైతుల ఇళ్ల దగ్గరకు వెళ్లి పట్టాపాసుపుస్తకాలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అన్నదాతలను వెంటాడుతున్న వర్షాభావం

- నియోజకవర్గంలో కరవు ఛాయలు
- ఎండుతున్న పైర్లు.. ఆందోళనలో రైతన్నలు



పూతకాతదశలో పెసర ఇలా

న్యూస్‌టుడే, దామరగిద్ద

ఈ ఏడాది వర్షాభావం అన్నదాతలను వెంటాడుతుంది. సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని ఖరీఫ్ సాగుతో అప్పుల ఊబి నుంచి గట్టెక్కుతామని కొండంత ఆశతో సాగు చేసిన పైర్లు వాడుముఖం పట్టి ఎండుతుండటంతో రైతన్నలను దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నా పరిస్థితి పేట నియోజక వర్గంలో నెలకొంది. వర్షాకాలం రెండు నెలలు దాటిన చెరువుల్లో, కుంటల్లో చుక్కానీరులేదు. కనీసం సరైన వర్షం లేక ముందస్తుగా వచ్చే ఖరీఫ్ వర్షాదారపు పైర్లు పెసర, మినుప పైర్లు దెబ్బతిన్నాయి. పేట నియోజకవర్గంలో గత 20రోజులుగా వానలు మొఖం చాటేశాయి. జూన్‌లో సాధారణ వర్షాపాతం కంటే ఎక్కువగానే నమోదైన జూలైలో మాత్రం వర్షాలు పూర్తిగా ముఖం చాటేశాయి. దీంతో అన్నదాతలు ఆకాశం వైపు ఎదురు చూపులు చూస్తున్నా

వరుణుడు కరుణించటం లేదు. వడ్డీకి వేలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టు బడులు పెట్టిన రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డా పరిస్థితి పేట నియోజకవర్గంలో నెలకొంది. ఎకరాకు రూ.5నుంచి 10వేలకు పైగా పెట్టుబడులు పెట్టిన రైతన్నకు దిక్కుతోచని దుస్థితి ఏర్పడింది. ప్రస్తుతం పూత కాత దశలో ఉన్నా పెసర, మినుప పైర్లు వర్షం లేక ఇది వరకు 65శాతం పంట దెబ్బ తింది. సరైన వర్షాలు లేక కంది, పత్తి, ఆముదం, పంటలపై కుడా దిగుబడి ప్రభావం పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేట నియోజక వర్గంలో అన్ని పంటలు కలిపి సాధారణ సాగు 1,05,693 ఎకరాలు సాగవుతుంది. కానీ ఈ ఏడాది 76,793 ఎకరాలు మాత్రమే సాగయ్యింది. సాగు చేసిన పైర్లలో ప్రస్తుతం దామరగిద్ద, పేట మండలంలో పెసర, మినుప పైర్లు పూతకాతదశలో ఉన్నాయి. వర్షాలు లేక ఈ రెండు పైర్లు ఇప్పటికే 65శాతం పంట దిగుబడి తగ్గిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఇంకా 28,900 ఎకరాలు భూమి సాగుకు నోచుకోలేదు. ఇలాగే పదిరోజుల్లో వర్షాలు పడకపోతే ఈ పైర్లకు పెట్టిన పెట్టుబడి కూడా దక్కని స్థితి ఏర్పడుతుంది. కాగా చెరువుల ఆయకట్టు, బోర్ల కింద భూములు బీడుగా దర్శనమిస్తున్నాయి.

పేట నియోజకవర్గలో అధికారిక లేక్కల ప్రకారం జూన్, జూలైలో వర్షాపాతం నమోదు ఇలా.

జూన్‌లో	సాదారణ వర్షం	నమోదైన వర్షం	జూలైలో	సాదారణ వర్షం	నమోదైన వర్షం
దామరగిద్ద	78	210	-	144	83.8
ధన్వాడ	73	230	-	135	103
నా: పేట	75	234	-	39	68
కోయిలకొండ	-	-	-	-	-

నియోజకవర్గంలో పంటల వారీగా సాగు వివరాలిలా..

- కంది 35,896ఎకరాలు, పత్తి10,776, జోన్న 10,670, ఆముదం 8,685, పెసర 5,805, మినుం 4,235 ఎకరాల్లో సాగు చేశారు. వీటితో పాటు ఇతర పంటలు కూడా కొన్ని ఎకరాల్లో సాగుచేసిన రైతులకు ఆశించిన ఫలితం దక్కని స్థితి ఏర్పడింది.

ఎకరాల్లో పంటలు సాగు చేసిన రైతులు ఆకాశం వైపు వరుణుడి కరుణ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న కరుణించక పైర్లు ఎండు ముఖం పట్టి అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు.



పూతకాతదశలో వాడిన మినుప పైరు ఇలా

నియోజక వర్గంలో మండలాల వారీగా సాగు వివరాలిలా......

మండలం	పైరు కంది	జోన	పత్తి	ఆముదం	పెసర	మినుము	వరి...
నారాయణపేట	9696	1355	2856	750	2860	1500	450
దామరగిద్ద	11500	1575	450	015	2375	2700	350
ధన్వాడ	3700	1850	3250	3500	260	35	375
మరికల్	4500	120	3770	2850	160	-	850
కోయికొండ	6500	10670	450	1570	150	-	1250

ఏడీప ఏమంటున్నారంటే. ప్రస్తుతం వర్షాలు లేక పూత దశలో ఉన్న పెసర, మినుప పైర్లు దిగుబడి తగ్గుతుంది. ప్రస్తుతం వర్షం పడితే ఇతర పంటలకు అంతంగా ప్రభావం పడదు. పెసర, మినుప పైర్లదిగుబడి తగ్గుతుంది. వీటిని కొంత వరకు రక్షించేందుకు చర్యలు చేపట్టాలి. వ్యవసాయాధికారుల సూచన మేరకు డీఏపీ, యూరియా కలిపిన నీటిని పైరుపై పిచికారి చేస్తే పెసర, మినుప పైరును కొంతమేర రక్షించుకోవచ్చు.

- సక్రియానాయక్ ఏడీఏ నారాయణపేట.

బాలల హక్కులపై శిక్షణ

నారాయణపేట పట్టణం, న్యూప్‌టుడే : బాలల హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకుని హక్కులను కాపాడుకోవాలని డీఆర్పీలు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమవేశపు గదిలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో హెల్ప్ స్వచ్ఛంధ సంస్థ డీఆర్పీలు కిశోర బాలల సంఘాల విద్యార్థులకు బాలల హక్కులపై శిక్షణ నిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు నారాయణపేట, దామరగిద్ద, ఊట్కూర్, ధన్వాడ మండలాల నుంచి కిశోర బాలల సంఘాల అధ్యక్షుడు, బాల విలేకరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, కృష్ణ, అరుణ, రిజ్వానాబేగం, క్లస్టర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

కొల్లంపల్లి(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు బొంబాయి హన్మంతు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలంలోని కొల్లంపల్లిలో వాల్మీకి సంఘం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మండల అధ్యక్షుడు ఎం.బి. హన్మంతు హాజరై మాట్లాడారు. వాల్మీకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం వాల్మీలకు సంఘాలు ఏర్పాటుచేసి ఏకాతాటిపై తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఐక్యంగా ఉంటే సమస్యలను సాధించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హన్మంతు, ప్రధాన కార్యదర్శి యాదయ్య, భాస్కర్, పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జాజాపూర్(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని..భోజనం చేసే సమయంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని కోటకొండ పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ గోవిందరాజు అన్నారు. గురువారం మండలంలోని జాజాపూర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను వేయడం జరిగింది. కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మీదేవమ్మ, ఆశకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుర కమిషనర్‌కు కౌన్సిలర్ల సన్మానం



కమిషనర్ సురేష్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

నారాయణపేట, న్యూస్‌టుడే : పేట పురపాలిక కమిషనర్ సురేష్‌ను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కొనంగేరి జ్యోతి, రమేష్ గురువారం సన్మానించారు. పుర కమిషనర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌ను మాజీ మార్కెట్ ఛైర్మన్ సుధాకర్ నేతృత్వంలో కౌన్సిలర్లు కలిశారు. అధికార, ప్రతిపక్ష పార్టీల సహకారం తీసుకుని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శశికాంత్, శ్రీనివాస్, బాలకిషన్ పాల్గొన్నారు.

కోరంలేక మండలసభ వాయిదా

దామరగిద్ద, న్యూస్‌టుడే : దామరగిద్ద ఎంపీపీ పెద్ద కిష్టప్ప అధ్యక్షతన గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక ఇంఛార్జి ఎంపీడీవో సిద్రామప్ప వాయిదా వేశారు. మండలంలో మొత్తం 17మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. ఇందులో కేవలం 6గురు ఎంపీటీసీలు మంజుల కన్కిరెడ్డి, సత్యమ్మ తిప్పన్న, భానుప్రియ, మల్లేశ్, చాంద్‌పాషా, రాచప్పలు మాత్రమే హాజరైనారు. మిగత 11 మంది ఎంపీటీసీ సభ్యులు తమకు విధులు, నిధులు లేనిది ఎందుకు హాజరు కావాలాని సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో ఎంపీడీవో సిద్రామప్ప కోరం లేదంటూ మండల సమావేశం వాయిదా వేశారు. ఈ సమావేశానికి తహశీల్దారు బాలాజీ, ఎంఈవో వెంకటయ్య, సూపరిండెంట్ అనసూయ, వైద్యాధికారి అపర్ణ పాల్గొన్నారు.

కార్పొరేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : అక్షరాల పేరుతో రూ. లక్షలు వసూలు చేస్తున్న కార్పొరేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి సాయికుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేటు కళాశాల యాజమన్యల వత్తిడితోనే విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని అరోపించారు. జిల్లా నాయకులు గణేష్, నర్సిములు, సతీష్, నరేష్ పాల్గొన్నారు.

భార్యను వేధించిన కేసులో.. భర్తకు జైలు

ధన్వాడ : భార్యను వేధించిన కేసులో భర్తకు ఆరు నెలల జైలుశిక్ష, రూ. ఒక వెయ్యి జరిమానాను విధిస్తూ నారాయణపేట కోర్టు న్యాయమూర్తి సాయికుమార్ గురువారం తీర్పు వెల్లడించినట్లు ధన్వాడ ఎస్ఐ జానకిరాంరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధన్వాడ మండలంలోని గోటూర్‌కు చెందిన రాజుకు అదే మండలంలోని హన్మాన్‌పల్లి గ్రామానికి చెందిన సావిత్రితో 2002 ఏడాది పెళ్లి జరిగింది. వివాహం సందర్భంగా సావిత్రి తల్లిదండ్రులు నగదు, బంగారు కట్నకానుకగా అందజేశారు. కొన్ని రోజుల పాటు సుఖంగా ఉన్న ఆ తర్వాత సావిత్రికి భర్త వేధింపులు మొదలయ్యాయి. విధిలేని పరిస్థితుల్లో సావిత్రి పోలీసులను ఆశ్రయించగా 2010 ఏడాది పోలీసు కేసు నమోదైంది. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరవింద్ కిరణ్ అయిదుగురు సాక్ష్యులను ప్రవేశ పెట్టి వాదించడంతో వేధింపులు నిజమేనని రుజవయ్యాయి. దీంతో న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ రాజుకు ఆరు నెలల జైలుశిక్ష, రూ. ఒక వెయ్యి జరిమానా విధించారని ఎస్ఐ వెల్లడించారు.

వైభవంగా శ్రీ రాఘవేంద్రస్వామి రథోత్సవం

నారాయణపేట, న్యూస్‌టుడే : పేట పళ్లా వీధిలోని శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో కొనసాగుతున్న 346వ ఆరాధన ఉత్సవాలు గురువారం స్వామి మహారథోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. రథోత్సవంతో పాటు కనకాభిషేకం, నిర్మాల్యం, అష్టోత్తర సేవ, పంచామృతాభిషేకం, విశేష పుష్పాలంకరణ, మహా మంగళ హారతి, నైవేద్యం పూజలు చేశారు. ఉత్తరాధన వేడుకలను పురస్కరించుకుని ప్రహ్లాదరాజుల విగ్రహానికి దాస్య సాహిత్య భక్తి గీతాల మధ్య పల్లకిసేవ, మహా రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురఛైర్‌పర్సన్ గందెఅనసూయ, మార్కెట్‌ఛైర్మన్ బండి వేణుగోపాల్, విండో అధ్యక్షుడు సత్యయాదవ్, తెరాస నాయకులు రమేష్‌గౌడ్, సరాఫ్‌నాగరాజ్, ఆలెనూర్ వినోద్, భాజపా నియోజకవర్గ ఇంఛార్జి ప్రభాకర్ వర్ధన్, నగరశాఖ అధ్యక్షుడు బోయలక్ష్మణ్, ఆలయ అర్చకులు నర్సింహాచారి, భీంసేన్‌రావు, శాంతానంద్ పాల్గొన్నారు.



పల్లకిసేవలో పాల్గొన్న సేవా సమితి సభ్యులు

పాత పింఛను విధానం పునరుద్దరించాలి

దామరగిద్ద, న్యూస్‌టుడే : కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ దామరగిద్ద తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు గురువారం దామరగిద్ద తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘుపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షా 20వేలమంది ఉపాధ్యాయ, ఉద్యోగుల కుటుంబాల భద్రతను దెబ్బతీసే కాంట్రిబ్యూటరి పెన్షన్ పథకాన్ని ప్రభుత్వం వెంటనే రద్దుచేసి పాతపెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలంటే ఉపాధ్యాయ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలన్ని ఏకతాటిపైకొచ్చి సీపీఎస్ రద్దుకు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు ఎంఈవో వెంకటయ్య మద్దతు ప్రకటించారు. అనంతరం తహశీల్దారు బాలజీకి వినతి పత్రం సమర్పించారు. మండల అధ్యక్ష కార్యదర్శులు సాయన్న, మధుసూధన్, బాలాజీ, రాములు, గోపాల్, వెంకటెశ్, ఉసెన్, ఎఎస్‌వో జ్యోతి, వీఆర్వో రామేశ్వరమ్మ, నిఖిల్ పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446143; వాటర్ సప్లై: 282430 గ్యాస్ ఏజెన్సీ : 282462 ఎమ్మార్వో ఆఫీస్ : 282534 పోలీస్ స్టేషన్ రూరల్: 271633; టౌన్: 272333 మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091 అగ్రికల్చరల్ ఆఫీస్ : 282349

ఫైర్ స్టేషన్ : 101 విద్యుత్ ఎంక్వయిరీ : 282548 ప్రభుత్వాసుపత్రి : 282354 అంబులెన్స్ నెం: 108, 283664 ఆర్టీసీ ఎంక్వయిరీ: 08506-282331 పోలీస్ కంట్రోల్ రూం: 100 ఎంపీడీఓ ఆఫీస్ నెం: 282531

నారాయణపేట

నాణ్యత విస్మరిస్తే ఊరుకోం

ధన్వాడ, న్యూస్‌టుడే : మిషన్ భగీరథ పనులను నాణ్యతతో నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులు కోరారు. గురువారం ధన్వాడలో భగీరథకు భూమిపూజ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలోనిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచి ఇందిర, వైస్‌ఎంపీపీ రాంచంద్రయ్య, ఎంపీటీసీ మల్లయ్య, మాజీ వైస్‌ఎంపీపీ ఉదయభాను, మాజీ సర్పంచి రాజుయాదవ్, ఎంపీడీవో శశికళ, ఈవోపీఆర్డీ కాశప్ప, కార్యదర్శి వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్‌పాండురెడ్డి

దామరగిద్ద, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి భాజపాను బలోపేతం చెద్దామంటూ భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్ పాండు రెడ్డి, బీజేవైఎం రాష్ట్రకార్యదర్శి సత్యయాదవ్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. గురువారం దామరగిద్ద మండలంలోని అన్నాసాగర్‌లో మండల భాజపా అధ్యక్షుడు సత్య నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రతంగ్‌పాండురెడ్డి, రాష్ట్ర బీజేవైఎం రాష్ట్రకార్యదర్శి సత్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకోసం పలు పథకాలు అమలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తామే అమలు చేస్తున్నామంటూ ప్రచారం చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేసీఆర్ రైతులకు నాల్గు విడతలు చేసిన రుణమాఫీ రుణాల వడ్డీకే సరిపోయిందని విమర్శించారు. పేదలకు రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడేకరాల భూమి ఇస్తామన్న హామీ ప్రచారానికే పరిమితమైంది తప్ప పేదలకు ఒరిగింది శూన్యమని విమర్శించారు. 2019 ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పార్టీని బలోపేతం చెద్దామన్నారు. స్థానిక శాసన సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అన్నాసాగర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు బంటు తిమ్మప్ప, కుర్వనాగప్ప, బోయిని చంద్రప్ప, పాఠశాల ఛైర్మన్ బింగి రాములుతో పాటు మరికొంత మంది పార్టీలో చేరినట్లు మండల భాజపా అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నియోజక వర్గ ఇంఛార్జి ప్రభాకర్ వర్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, జిల్లా నాయకులు గోపాల్‌రావు, వెంకట్ రెడ్డి గ్రామ అధ్యక్షుడు మోహన్‌రాజ్, పలు గ్రామాల భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నాసాగర్‌లో వార్డు సభ్యులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రతంగ్‌పాండురెడ్డి

వసతి గృహాన్ని పరిశీలించిన ఉప కలెక్టర్

నారాయణపేట, న్యూస్‌టుడే : పేట డివిజన్ కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఉప కలెక్టర్ కృష్ణాఆదిత్య గురువారం పరిశీలించారు. తన కార్యాలయం ఎదుటే బీసీ బాలికల వసతి గృహం ఉండటంతో ఉప కలెక్టర్ నడుచుకుంటూ వచ్చి పరిశీలించారు. పట్టణంలోని ఇతర బాలికల వసతి గృహాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, బీసీ బాలికల వసతి గృహంలోనే వాటిని నిర్వహించాలనే ఉద్దేశంతో చూసినట్లు ఉపకలెక్టర్ తెలిపారు. కాగా ఎన్నో సంవత్సరాల నాటి వసతి గృహం కావడంతో కొన్ని చోట్ల భవనం పెచ్చులూడింది. మరమ్మతు చేయించే విషయమై సంబంధిత అధికారులతో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.



వసతి గృహాన్ని పరిశీలిస్తున్న ఉప కలెక్టర్ కృష్ణాఆదిత్య

విమోచన దినోత్సవం ప్రభుత్వమే నిర్వహించాలి

మరికల్, న్యూస్‌టుడే : తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలని భాజపా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ భాజపా మరికల్ మండల శాఖ నేతృత్వంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉపతహశీల్దార్ గాయత్రికి వినతి పత్రం ఇచ్చారు. ప్రజలందరూ ఏకతాటిపై నిలిచి చేపట్టిన ఉద్యమాల కారణంగానే తెలంగాణ ప్రాంతం విముక్తి పొందిందన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు విమోచన దినాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని వినతిలో కోరారు. విమోచన ఉద్యమ ఘట్టాలను, పోరాట క్రమాన్ని పాఠ్యాంశంగా బోధించాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బి.భాస్కర్‌రెడ్డి, భాజపా లీగల్‌సెల్ జిల్లా కన్వీనర్ అనంత్‌రెడ్డి, ఆ పార్టీ శ్రేణులు వెంకటేష్, వేణు, రమేష్, మోనేష్‌గౌడ్, మోహన్‌లు ఉన్నారు.

రాష్ట్రంలో భాజపా ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యం

వింజమూర్(కోయిలకొండ) : రాష్ట్రంలో 2019ఎన్నికల్లో భాజపా ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని జిల్లా భాజపా అధ్యక్షురాలు పద్మజారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వింజమూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెరాస ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రవేశ పెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేరువ చేయలేదన్నారు. తెరాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రతంగ్‌పాండురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కెంచెశ్రీను, జిల్లా కార్యదర్శి గోపాల్, మండల అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి, కార్యదర్శి కృష్ణయ్యయాదవ్, నాయకులు సిద్ధిరామప్ప, చెన్నారెడ్డి, రాములుగౌడ్, శ్రీధర్, వేణు, యాదిరెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

సమాన వేతనం ఇవ్వాలని వినతి

నారాయణపేట పట్టణం : సమానపనికి సమాన వేతన చట్టంను అమలు చేయాలని స్థానిక ఉప కలెక్టరు కృష్ణా ఆదిత్యకు సీఆర్పీలు వినతిపత్రాన్ని అందించారు. గురువారం డివిజన్ పరిధిలోని సీఆర్పీలు ఉపకలెక్టరును కలిసి సమాన పనికి సమాన వేతన చట్టంను అమలు జరిగేతే పనికితగ్గ వేతనం అందుతుందని కోరారు. ఈ సందర్భంగా ఉప కలెక్టరు మాట్లాడుతూ ఎస్పీడీ కిషన్ గారితో మాట్లాడి సీఆర్పీలకు న్యాయం చేస్తానని హామి ఇచ్చినట్లు సీఆర్పీలు తెలిపారు. కర్నాకర్, రాజశేఖర్ గౌడ్, ఆరీఫ్, మహిపాల్, ఎల్లాగౌడ్, రాజు, దస్తప్ప, ఉసేనప్ప, శివ, మహేష్, రవి ప్రకాష్, రోజా పాల్గొన్నారు.

విశ్వకర్మ మండల సంఘం కార్యవర్గం

కోయిలకొండ : కోయిలకొండ మండల విశ్వకర్మల నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం జిల్లా కన్వీనర్ వడ్ల శేఖర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శిగా తిరుపతయ్యాచారి, మురళీచారి, కోశాధికారులుగా రాజుచారి, శేఖర్‌చారి, గౌరవ అధ్యక్షుడుగా కృష్ణయ్యాచారి, మల్లికార్జున్‌చారి, ఉపాధ్యక్షుడుగా నారాయణచారి, ఆంజనేయులుచారి, భీమాచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అనుమతి లేని వెంచర్లపై చర్యలు తీసుకోవాలని వినతి

మరికల్ : మరికల్‌లో అనుమతి లేకుండా వెలుస్తున్న వెంచర్లపై చర్యలు తీసుకోవాలని గురువారం స్థానికులు పంచాయతీ కార్యదర్శి సుష్మను కోరారు. స్థానిక రాయచూర్ రోడ్డు వైపున ఉన్న 33/11 కేవి విద్యుత్తు ఉపకేంద్రం వెనుక భాగంలో పంచాయతీ అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు చేసి వ్యవసాయ భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన తర్వాతనే ప్లాట్లు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి సుష్మ మాట్లాడుతూ పంచాయతీ నుంచి అనుమతులు తీసుకోవాలని యాజమానికి నోటీసులు ఇస్తామన్నారు.

వంటగది నిర్మాణాన్ని పూర్తిచేయాలని వినతి

మరికల్, న్యూస్‌టుడే : మరికల్ మండల కేంద్రంలోని ఉర్దు మాధ్యమం ఉన్నత పాఠశాలలో వంట గది నిర్మాణం పూర్తికాక పోవడంతో గోడలు వెక్కిరిస్తున్నాయి. దాదాపు ఏడాది అవుతున్న అసంపూర్తి నిర్మాణం పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. పలితంగా ప్రస్తుతం వానలు కురుస్తుండటంతో ఇటుక గోడలు కరిగిపోతున్నాయి. నిర్మాణం పూర్తిచేయాలని ఉన్నత అధికారులను పాఠశాల ఉపాధ్యాయ బృందం వారు కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై ఇంఛార్జి ఎంఈవో మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకుంటామన్నారు.

నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ



మరికల్ : ఉర్దూమాధ్యమ పాఠశాలలో మాత్రలను పంపిణీ చేస్తున్న వైద్యులు

మరికల్, న్యూస్‌టుడే : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం మరికల్ మండల కేంద్రంలోని ఉర్దు మాధ్యమం పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఏడాది నుంచి 19 ఏళ్ల వయస్సున్న పిల్లలు ఈ మాత్రలు వేసుకుని వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డా.హరినాథ్ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల జీహెచ్ఎం అబ్దుల్‌రఫ్, హెచ్ఎం ఇస్మాయిల్, వైద్య సిబ్బంది అయూబ్‌ఖాన్, బస్వరాజ్, ఆశమ్మలు ఉన్నారు.

దామరగిద్ద : దామరగిద్ద మండల కేంద్రంలో నులిపురుగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. 1నుంచి19 ఏళ్ల పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు వాడాలని నారాయణపేట క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మండలంలోని 1నుంచి 19ఏళ్ల వయస్సు పిల్లందరికి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఆమె చెప్పారు. డాక్టర్ అపర్ణ, సీహెచ్‌వో హన్మంతు, అశోక్, వెంకట్రామారెడ్డి, పిహెచ్‌ఎన్ సునంద, సూపర్ వైజర్‌లు అంజిలమ్మ, శంకర్ పాల్గొన్నారు.

నారాయణపేట పట్టణం : ప్రతి ఒక్కరికి నులిపురుగుల మాత్రను వేయించాలని ఆరోగ్యవంత సమాజాన్ని నిర్మించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణను పురస్కరించుకొని స్థానిక బి.సి కాలనీ అర్బన్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేసి కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 1-19 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రను వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు నర్సింగ్‌రావు, హన్మంతు, అశోక్ కుమార్, సుదర్శన్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధన్వాడ : మండలంలో గురువారం నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని వైద్యాధికారి బాలాజీరావు తెలిపారు. మండలం మొత్తానికి 1 నుంచి 19 ఎండ్లలోపు వారు 9,894 మంది ఉండగా అందరికి మాత్రలు పంపిణీ చేయడమే కాకుండా వైద్య సిబ్బంది దగ్గరుండి మాత్రల్ని వేయించడం జరిగిందన్నారు. స్థానిక కస్తూర్బా విద్యాలయంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో బాలాజీరావుతో పాటు వైద్యాధికారిణి గౌతమి, పర్యవేక్షకులు అశోక్‌రాజు తదితరులు పాల్గొని విద్యార్థినీలకు మాత్రలు వేశారు. రాంకిష్టాయపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సుమలత, ప్రేమలత, మౌనికలు చిన్నారులకు మాత్రలు వేయించారు.

కొతలాబాద్(కోయిలకొండ) : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. నులిపురుగు వ్యాధికి గురైన పిల్లలు పోషకాహారలోపం, రక్తహీనతతో త్వరగా అలసిపోవడం, శారీరక ఎదుగుదల మందకొడిగా ఉంటుందని ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.అంబరీష అన్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా తప్పని సరిగా మాత్రలు వేసుకోవాలని డాక్టర్ సూచించారు. మాత్రల పంపిణీ మరో మారు ఈనెల 23న కూడా చేపడతామని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏబీవీపీ నిరసన

మరికల్, న్యూస్‌టుడే : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మరికల్ మండల ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిధులను విడుదల చేయాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తుండగా ఏబీవీపీ నాయకులపై జరిగిన లాఠీఛార్జికి నిరసనగా కళాశాల బంద్‌ను చేపట్టారు. నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాప్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాజేశ్, జానకిరాములు, రమేష్, మోహన్, అనిల్, నరేష్, విజయ్, అశోక్ పాల్గొన్నారు.



ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

దామరగిద్ద : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముట్టడికి వెళ్లిన ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఏబీవీపీ నాయకుల అరెస్టుకు నిరసనగా గురువారం దామరగిద్దలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో తరగతులను బహిష్కరించారు. బి.జయ, ఎం.అరుణ్, నర్సింహా, చంద్రశేఖర్, అఖిల్ పాల్గొన్నారు.

నారాయణపేట పట్టణం : విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏబీవీపీ నాయకుల అరెస్టుకు నిరసనగా గురువారం స్థానిక ఇంటర్, డిగ్రీ కళాశాల తరగతులను ఏబీవీపీ ఆధ్వర్యంలో బహిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ బాగ్‌కన్వీనరు ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనుమతులు లేని 29 కార్పొరేటు కళాశాలలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. నగర ఉపాధ్యక్షుడు భరత్‌కుమార్, పవన్, శ్రావణ్, క్రిష్ణ, విష్ణు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి మంచి రోజులెన్నడో?

కొత్త జిల్లాలు ఆవిర్భవించి పది నెలలైనా కనిపించని ప్రగతి



వనపర్తిలోని సురవరం ప్రతాపరెడ్డి స్మారక గ్రంథాలయం

రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటుతోపాటు ఆయా జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాలను జిల్లా గ్రంథాలయాలుగా మారుస్తూ అప్పట్లోనే ఉత్తర్వులను వెలువరించింది. కొత్త జిల్లా గ్రంథాలయాల ఏర్పాటుతో ఎంతో ప్రగతి జరుగుతందని ఆశించిన పాఠక లోకానికి నిరాశే మిగిలింది. జిల్లా గ్రంథాలయాల ప్రగతి ప్రకటనల వరకే పరిమితమైంది. వనపర్తి కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి స్మారక గ్రంథాలయం జిల్లా గ్రంథాలయంగా ఏర్పడి 10 నెలలైనా జిల్లా స్థాయిలో దీని అభివృద్ధి, విస్తరణ మాత్రం జరగలేదు. నేటికీ కొత్త జిల్లా గ్రంథాలయాల నిర్వహణ ఉమ్మడి జిల్లా పరిధిలోనే కొనసాగుతోంది. జిల్లా గ్రంథాలయానికి అధ్యక్షుణ్ని నియమిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి రెణ్నెల్లయినా నేటికీ నియామక ఉత్తర్వులు జారీ కాలేదు.

- న్యూస్‌టుడే, వనపర్తి పట్టణం

జిల్లా స్థాయిలో అభివృద్ధి అయితే..

వనపర్తి జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి స్మారక గ్రంథాలయం విస్తరణకు నోచుకోవడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పూర్వ గ్రంథాలయ స్థాయిలోనే కొనసాగుతోంది. జిల్లా గ్రంథాలయంగా మారితే పిల్లలు, మహిళలకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేస్తారని భావించారు. పాఠకుల అవసరాల దృష్ట్యా పుస్తకాల సంఖ్య పెరుగుతుందని ఆశించారు. గ్రంథాలయం కంప్యూటరీకరణకు నోచుకొని మెరుగైన పుస్తకాలు అందుబాటులోకి వస్తాయనుకున్నారు. ఇక్కడి పాఠక లోకానికి అనుగుణంగా, అందరికీ ఉపయోగపడే ప్రత్యేక భవనం సమకూరుతుందనుకున్నారు. అవేవీ కాకపోవడంతో పాఠకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా గ్రంథాలయం పాఠకుల అవసరాల మేరకు భూభాగ గదుల్లోనే ఉండాలి. దానికి భిన్నంగా స్థానిక శంకర్‌గంజిలో మొదటి అంతస్తులో ఉండడంతో అసౌకర్యంగా మారింది. వృద్ధులు, వికలాంగులు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఇక్కడి రహదారి రద్దీగా ఉండడంతో పిల్లలనూ గ్రంథాలయానికి పంపడానికి జంకుతున్నారు.

ఏయే పుస్తకాలు..

ప్రస్తుతం ఇక్కడ 9570 తెలుగు, 2038 ఆంగ్లం, 614 హిందీ, 687 ఉర్దూ భాషకు సంబంధించి మొత్తం 12,909 గ్రంథాలు, పుస్తకాలు మాత్రమే ఉన్నాయి. ఇక్కడ సుమారు 2,200 మంది సభ్యులు పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. రోజూ 15- 20 మంది చొప్పున పుస్తక డిపాజిటర్లు సద్వినియోగం చేసుకుంటున్నారు. పుస్తకాల సంఖ్యను పెంచాలని పాఠకులు కోరుతున్నారు. జిల్లా గ్రంథాలయానికి ప్రత్యేక భవనం సమకూరాల్సి ఉంది. ఉదయం 8గం. నుంచి రాత్రి 8గం.ల దాకా గ్రంథాలయం పనిచేసే అవకాశమున్నా చర్యలు తీసుకోవడం లేదు. ప్రస్తుతం రోజూ ఉదయం 8- 11గం.లు, సాయంత్రం 4- 7గం.ల వరకు మాత్రమే కొనసాగుతోంది. ప్రస్తుతం ఒక గ్రంథపాలకుడు, మరో సిబ్బంది మాత్రమే ఉన్నారు. జిల్లా గ్రంథాలయ స్థాయిలో అభివృద్ధి చేస్తే అకౌంట్స్, కంప్యూటర్ నిర్వహణ సిబ్బంది చేకూరే అవకాశముంది.

రాని అధ్యక్షుడి నియామక ఉత్తర్వులు..

వనపర్తిలోని సురవరం ప్రతాపరెడ్డి స్మారక జిల్లా గ్రంథాలయానికి రెణ్నెల్ల కిందట అధ్యక్షుణ్ని నియమించినట్లు ప్రభుత్వం ప్రటించింది. ఇంకా నియామక ఉత్తర్వులు జారీ కాలేదు. ఈ గ్రంథాలయ నిర్వహణ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ పరిధిలోనే కొనసాగుతోంది. దీనికితోడు నూతన అధ్యక్షుడి ఎంపిక నియామకపు ఉత్తర్వులు వస్తే జిల్లా గ్రంథాలయ నిర్వహణ మెరుగుపడి పలు వసతులు సమకూరే అవకాశముందని పలువురు అంటున్నారు. అన్ని వసతులతో నూతన భవనం చేకూరి మెరుగైన గ్రంథాలయ సేవలు పాఠక లోకానికి అందించాల్సిన అవసరముంది.



గ్రంథాలయంలోని పుస్తక భాండాగారం

గ్రంథాలయాన్ని విస్తరించాలి..



వనపర్తిలోని సురవరం ప్రతాపరెడ్డి స్మారక జిల్లా గ్రంథాలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి పరిస్తే ఈ ప్రాంత పాఠక లోకానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. నిరుద్యోగ యువతకు పోటీతత్వాన్ని ఎదుర్కొనేందుకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచితే ఎంతో బాగుంటుంది.

- జి.శాంతన్నయాదవ్, పాఠకుడు

త్వరలో ఉత్తర్వులు అందే అవకాశం



ప్రభుత్వం నియామక ఉత్తర్వులు త్వరలో జారీ చేసే అవకాశముంది. ఉత్తర్వులు రాగానే పదవీ బాధ్యతలను చేపట్టి ఈ గ్రంథాయాన్ని జిల్లాస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. ఈ ప్రాంత పాఠక లోకానికి అనుగుణమైన గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తాం.

- బి.లక్ష్మయ్య, గ్రంథాలయ జిల్లా నూతన అధ్యక్షుడు

ఆర్టీసీ టీజేఎంయూ...
ఉమ్మడి జిల్లా రీజియన్ కమిటీ ఏర్పాటు
అధ్యక్ష, కార్యదర్శులుగా నజీర్‌అహ్మద్, నాగేంద్రం




టీజేఎంయూ రీజియన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన నజీర్‌అహ్మద్, నాగేంద్రంలను సన్మానిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హన్మంతు

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఉమ్మడి జిల్లా రీజియన్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబ్‌నగర్‌లోని రోడ్లు, భవనాలశాఖ అతిథి గృహంలో ఏర్పాటైన టీజేఎంయూ జిల్లా సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హన్మంతుతోపాటు అధ్యక్షుడు టి.సుధాకర్, కార్యదర్శులు ఈఎన్‌గౌడ్, సురేందర్, శ్రీనివాస్, పీఎస్ఎస్‌రావ్, స్వాములయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది డిపోల నుంచి తరలివచ్చిన కార్మికులతో సమావేశమైన టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హన్మంతు అందరి అభిప్రాయాలతో ఉమ్మడి జిల్లా రీజియన్ కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. రీజియన్ కమిటీకి కల్వకుర్తి డిపోలో ఏడీసీగా పనిచేస్తున్న ఎండీ.నజీర్‌అహ్మద్‌ను అధ్యక్షుడిగా నియమించారు. మహబూబ్‌నగర్ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న నాగేంద్రంను కార్యదర్శిగా, షాద్‌నగర్ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న సంపత్‌కుమార్‌గౌడ్‌ను కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, అదే డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న ఎన్.మోహన్‌రావును ప్రచార కార్యదర్శిగా, మహబూబ్‌నగర్ డిపోలో ఏడీసీగా పనిచేస్తున్న ఆంజనేయులును కోశాధికారిగా నియమించారు. వీరితోపాటు మరో ముగ్గురిని ఉపాధ్యక్షులుగా, 14 మందిని కార్యదర్శులుగా నియమించారు. మొత్తం 22 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పాటైన రీజియన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు మిగతా కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం కొత్త కార్యవర్గంతో ఏర్పాటైన సమావేశంలో టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హన్మంతు మాట్లాడారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్లకు, కండకర్టర్లకు ఉద్యోగ భద్రత కరవైందని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తేనే భద్రత ఏర్పడుతుందన్నారు. ఆర్టీసీలో అద్దె బస్సుల రద్దుకు గుర్తింపు సంఘం కృషి చేయడం లేదని, ఆ దిశగా తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నడుం బిగిస్తుందన్నారు. గుర్తింపు సంఘం వైఫల్యాలను కార్మికుల్లో ఎండగడతామని పేర్కొన్నారు.

ప్రాజెక్టుల నిర్మాణంలో వివక్ష చూపితే పోరాటం

ఏఐసీసీ కార్యదర్శి, శాసనసభ్యుడు చిన్నారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

వనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు తీరని అన్యాయం తలపెడుతోందని, ఇలాంటి అన్యాయాలపై ఇతర పార్టీలతో కలిసి పోరాడతామని ఏఐసీసీ కార్యదర్శి, శాసనసభ్యుడు జి.చిన్నారెడ్డి అన్నారు. ఆర్డీఎస్, జూరాల ప్రాజెక్టుల నీటి కేటాయింపులకు అనుగుణంగా పునరుజ్జీవానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ గురువారం వనపర్తి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయన ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏ కొత్త పథకం ప్రవేశపెట్టినా ఉత్తర తెలంగాణలోనే ప్రారంభిస్తున్నారని, దక్షిణ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్డీఎస్ ప్రాజెక్టుకు 16 టీఎంసీలు, జూరాల ప్రాజెక్టుకు 18 టీఎంసీలు, నిర్ధారిత నీటి కేటాయింపులున్నా.. వీటిని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఉత్తర తెలంగాణలోని ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు పునరుజ్జీవానికి రూ.2వేల కోట్లు కేటాయించి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం దక్షిణ తెలంగాణపై వివక్ష చూపినట్లేనన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులకు తీరని అన్యాయం జరిగిన మాట వాస్తవమేనన్నారు. కాంగ్రెస్, తెదేపాలోని ఆంధ్రా నాయకుల అధిపత్యంతోనే జరిగిందన్నారు. తెదేపా 17 ఏళ్ల పాలనలో వనపర్తి ప్రాంత తెరాస ముఖ్య నాయకులూ ఉన్నారని, అది మర్చి ఇప్పుడు విమర్శలు చేయడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ కాలంలో అయిదేళ్లపాటు మహబూబ్‌నగర్ ఎంపీగా కొనసాగిన కేసీఆర్‌కు జిల్లా ప్రాజెక్టుల గురించి తెలియదా.. అని ప్రశ్నించారు. ప్రాజెక్టులపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బచావో ఆర్డీఎస్, జూరాల పేరిట పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. చలో సెక్రటేరియట్, చలో ప్రగతిభవన్ పేరిట భవిష్యత్తు కార్యాచరణను రూపొందించి అమలు పరుస్తామన్నారు. కరీంనగర్ జిల్లాలో 90శాతం సాగునీరందించే ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టును రూ.2వేల కోట్లతో ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేయడం, 14శాతం మాత్రమే వ్యవసాయానికి నీరుండే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల ప్రాజెక్టుల పునరుజ్జీవింపజేయడానికి పూనుకోకపోవడం దురదృష్టకరమన్నారు. అన్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతోనే ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకున్నామని, సొంత రాష్ట్రం ఏర్పడ్డాకా ప్రాజెక్టులపై అన్యాయం జరిగితే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం నీరుగారినట్లేనన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారెడ్డిది అవగాహనా రాహిత్యం

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



బోర్డు సాయంతో ప్రాజెక్టులపై వివరిస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి, న్యూస్‌టుడే : ఆర్డీఎస్, జూరాల ప్రాజెక్టులను పునరుజ్జీవింపజేయాలని వనపర్తి శాసనసభ్యుడు చిన్నారెడ్డి చేస్తున్న నిరాహారదీక్ష ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా.. ఆయన సాంకేతిక అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి విమర్శించారు. గురువారం సాయంత్రం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాత బల్లపై ప్రాజెక్టుల వారీగా వివరణ ఇస్తూ మాట్లాడారు. 60 ఏళ్లు ఎమ్మెల్యేలు, మంత్రులుగా ఉన్నవారి నిర్వాకంతోనే తెలంగాణ అభివృద్ధికి నోచుకోకపోతే కొట్లాడి తెచ్చుకున్నామన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసిన చిన్నారెడ్డి ఏ సాంకేతిక పరిజ్ఞానంతో మాట్లాడుతున్నారో.. ఆయనకే తెలియాలని, వనపర్తి నియోజకవర్గంలో ఆయన ప్రయత్నంగా ఒక్క ఎకరానికీ నీరు తీసుకు రావడంతో విఫలమైన ప్రజాప్రతినిధిగా ఆయన అభివర్ణించారు. వనపర్తి జిల్లాకు నీరుతెచ్చే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2015 జూన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలెవరూ రాలేదని విమర్శించారు. వారి హయాంలో జరగనిది తెరాసలో అవుతోందని కుళ్లుకున్నారని దుయ్యబట్టారు. ఇదే పాలమూరు ఎత్తిపోతలను చిన్నారెడ్డి బహిరంగంగా వ్యతిరేకించిన మాట తెలంగాణవాసులు ఇంకా మరవలేదన్నారు. జిల్లాకు నీరు కావాలన్న చిత్తశుద్ధి ఉంటే ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించబోరన్నారు. ఏదుల రిజర్వాయరు నుంచి నియోజకవర్గానికి 30వేల ఎకరాలకు అదనంగా నీరు తెస్తామని, కేఎల్ఐ, పాలమూరులతోనే నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. జూరాల నీరు నియోజకవర్గంలోని పెబ్బేరుకే వస్తుందని, ఆర్డీఎస్ కింద వనపర్తికి ఒక ఎకరానికి నీరు రాదన్నారు. అలాంటప్పుడు దీక్ష దేనికని ఆయన ప్రశ్నించారు. ఆర్డీఎస్ నుంచి 15.9 టీఎంసీల నీటి వాటాను సద్వినియోగం చేసుకోవడంలో భాగంగా సుంకేసుల నుంచి తుమ్మిళ్ల ఎత్తిపోతల ద్వారా 9టీఎంసీలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాదిలోగా నడిగడ్డకు నీరిస్తామన్నారు. బచావత్ ట్రైబ్యునల్ ప్రకారం జూరాలను 18 టీఎంసీలతో నిర్మించాలని అనుకున్నా ఆనాటి నాయకులు పట్టించుకోని కారణంగా 12 టీఎంసీలకే నిర్మించారన్నారు. ఇప్పుడు ప్రాజెక్టు, నీటి సామర్థ్యాన్ని పెంచుకోవడం సాంకేతికంగా సాధ్యమా అని ప్రశ్నించారు. తెరాస అధికారంలోకి వచ్చి ఉమ్మడి జిల్లాలో వైద్య, వ్యవసాయ, మత్స్య కళాశాలను తీసుకొచ్చామన్నారు. పుర అధ్యక్షుడు రమేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు లక్ష్మయ్య, కౌన్సిలర్లు వాకిటి శ్రీధర్, లోక్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ : పాత పాలమూరులో నేటికీ తెరచుకోని చౌకధర దుకాణం

ప్రజాపంపిణీ ఆలస్యం..
నిరుపేదలకు అవస్థ

- 799 దుకాణాలకు 410 ప్రారంభం
- 107 గ్రామాల్లో అంతర్జాల సమస్య

ప్రజా పంపిణీ వ్యవస్థ.. మహబూబ్‌నగర్ జిల్లాలో నిరుపేదలకు అవస్థగా మారింది.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించే నిత్యావసరాలు పొందేందుకు కార్డుదారులు నిత్యం చౌకధర దుకాణాల వద్ద పడిగాపులు పడాల్సి వస్తోంది. . రోజు కూలికెళ్తేగానీ పూటగడవని పేదలు.. రూపాయికి కిలో బియ్యం కోసం రోజు వారి కూలీ పోగొట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇందుకు డీలర్లు ఆగస్టు నెలకు సంబంధించిన డీడీలు చెల్లించకపోవడం ప్రధాన కారణం కాగా.. డబుల్ ఎంట్రీ, అంతర్జాల అవస్థలతో ఇటు డీలర్లకు, సరకులు అందక అటు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ అర్బన్

మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా 26 మండలాల పరిధిలో మొత్తం 799 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. వీటిలో ఇప్పటి వరకు 772 మంది చౌకధరల దుకాణ డీలర్లు డీడీలు చెల్లించగా.. ఇంకా 27 మంది డీడీలు కట్టలేదు. దీంతో ఈ నెల 10 నాటికి ఈ-పాస్ విధానంలో ప్రజా పంపిణీ 410 దుకాణాల్లో మాత్రమే ప్రారంభించారు. ఇంకా 389 దుకాణాల్లో నేటికీ ప్రజలకు సరకులు అందించే కార్యక్రమం ప్రారంభం కాలేదు. జిల్లావ్యాప్తంగా 799 చౌకధర దుకాణాలకుగాను ఇప్పటి వరకు సరకులు 363 దుకాణాలకు మాత్రమే చేరాయి. ఇంకా 436 దుకాణాలకు నిత్యావసరాలు సరఫరా కాలేదు. దీంతో అన్నపూర్ణ, అంత్యోదయ, ఆహారభద్రత కార్డులు కలిగిన 3,66,775 మందికి అందాల్సిన బియ్యం, ఇతర నిత్యావసరాల పంపిణీ ఆలస్యం కానుంది. ప్రభుత్వ చౌకధరల దుకాణాలపై ఆధారపడిన పేదవర్గాల పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పటికే రేషన్ దుకాణాల ద్వారా అందించే నిత్యావసర వస్తువులు తొమ్మిది నుంచి రెండుకు పడిపోయాయి. కేవలం బియ్యం, చక్కెర మాత్రమే ప్రభుత్వం ఈ దుకాణాల ద్వారా అందిస్తోంది. మార్కెట్‌లో పెరిగిన ధరలతో నిత్యావసరాలు కొనలేక నిరుపేదలు నానా పాట్లు పడుతున్నారు. ఇప్పటికే ఈ-పాస్ విధానం ద్వారా వేలిముద్రలు పడక.. సర్వర్, అంతర్జాల ఇబ్బందుల వల్ల జిల్లాలో అనేక మంది నిత్యావసరాలు పొందలేకపోతున్నారు.

డబుల్ ఎంట్రీ అవస్థ : జిల్లాలోని అనేక చౌకధరల దుకాణాలకు సంబంధించిన ఆర్వోలు చెల్లింపు ప్రక్రియలో మండల తహశీల్దారు కార్యాలయాల్లో డబుల్ ఎంట్రీ కావడంతో డీలర్లకు అవస్థగా మారింది. కార్డుదారులకు అనుగుణంగా ఒక చౌకధర దుకాణానికి మొత్తం 500 క్వింటాళ్ల బియ్యానికి డీలరు ఆర్వో పొంది వాటిని ప్రజా పంపిణీలో భాగంగా డీలరు కార్డుదారులకు అందించారు. అయితే ఆయన పొందిన ఆ ఆర్వోను అంతర్జాలంలో నమోదు చేసే సమయంలో అది రెండు పర్యాయాలు (డబుల్‌ఎంట్రీ) నమోదు కావడంతో ఆ దుకాణంలో నిల్వ ఉన్న బియ్యం వివరాల్లో మొత్తం 500+500=1000 కాగా పంపిణీ చేసిన బియ్యం తీసివేస్తే ఇంకా 500 నిల్వ ఉన్నట్లు అంతర్జాలంలో చూపెడుతుంది. దీంతో ఆ డీలరు దుకాణంలో 500 నిల్వ ఉన్నవాటిని పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఆయనకు బియ్యం కోటా నిల్వల్లో తేడాలు ఉండడంతో మిషన్ కొత్తగా బియ్యం కేటాయింపును తీసుకోదు. దీంతో జిల్లావ్యాప్తంగా దాదాపు 15 దుకాణాల డీలర్లు తహశీల్దార్లు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతుండగా.. చౌకధర దుకాణాల వద్ద నిరుపేదలు బియ్యం ఎప్పుడిస్తారో అని పడిగాపులు కాస్తున్నారు.



జిల్లా కేంద్రంలో ఓ దుకాణం వద్ద సరకులు దించుతున్న దృశ్యం (జిల్లాలో 363 దుకాణాలకు మాత్రమే సరకులు చేరాయి)

కార్డులు, యూనిట్లు ఇలా.. : జిల్లాలో మొత్తం 3,66,775 ఆహారభద్రత కార్డులు ఉన్నాయి. వీటిలో ఆహారభద్రత కార్డులు (ఎఫ్‌ఎస్‌సీ) 27,465లు ఉండగా వీటి పరిధిలో లబ్ధిదారులు 71,589 మంది ఉన్నారు. అంత్యోదయ ఆహార భద్రత కార్డులు (ఏఎఫ్‌ఎస్‌సీ) 3,39,041లు ఉండగా వీటి పరిధిలో 12,18,014 మంది లబ్ధిదారులు ఉన్నారు. అన్నపూర్ణ కార్డులు 269 ఉండగా వీటి పరిధిలో 312 మంది లబ్ధిదారులు ఉన్నారు.

అంతర్జాల అవస్థలు : జిల్లావ్యాప్తంగా 107 గ్రామాల్లో అంతర్జాలం సేవలు పూర్తిస్థాయిలో అందక పోవడంతో డీలర్లు, నిరుపేదలు అవస్థలు పడుతున్నారు. అత్యధికంగా ఊట్కూరు మండలంలోని 16 గ్రామాలు, మక్తల్‌లో 10, దామరగిద్ద-10, నర్వ-9, గండీడ్-8, హన్వాడ-6, మాగనూరు-6, రాజాపూర్-5, భూత్పూరు-5, కోస్గి-4, క్రిష్ణ, కోయిలకొండ-4, నవాబుపేట-3, అడ్డాకుల-3, మూసాపేట-2, నారాయణపేట-2, ధన్వాడ-2 గ్రామాల్లో సర్వర్ పూర్తిస్థాయిలో వేగవంతంగా అందడం లేదు. మరికల్, బాలానగర్, మహబూబ్‌నగర్, దేవరకద్ర, సీసీకుంట తదితర మండలాల్లోని ఒక్కో గ్రామంలో సర్వర్ సిగ్నల్స్ పూర్తిస్థాయిలో అందడం లేదు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం : డైనమిక్ కీ రిజిస్టర్ జనరేట్ ఆలస్యం కావడంతో కొంత ఆలస్యం జరిగింది. డబుల్ ఎంట్రీలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అధికారులకు నివేదించాం. రెండు రోజుల్లో ఈ సమస్య పరిష్కారం అవుతుంది. సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర అధికారులను కోరాం. జిల్లాలో ప్రజా పంపిణీ సాఫీగా సాగేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలు చేపడుతున్నాం. కార్డుదారులకు కచ్చితంగా వంద శాతం ప్రభుత్వం సరఫరా చేసే నిత్యావసర సరకులు అందిస్తాం.

– శారదాప్రియదర్శిని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, మహబూబ్‌నగర్

పాలమూరులో తేలికపాటి వర్షాలే

మహబూబ్‌నగర్ (వ్యవసాయం), న్యూస్‌టుడే : ఇతర ప్రాంతాల్లో మంచి వర్షాలు కురుస్తున్నప్పటికి పాలమూరు జిల్లాలో వర్షాలు మాత్రం కురవడం లేదు. గురువారం ఒక్క నర్వ మండలంలో అత్యధికంగా 39.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మరెక్కడా పెద్ద వర్షాలు కురవలేదు. ముసురు లాంటి తేలికపాటి జల్లులు, ఆ తరువాత మేఘాలు కమ్ముకోవడం మినహా ఎక్కడా పెద్దగా వర్షాలు కురవలేదు. జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం కొద్దిసేపు వర్షం పడింది. భూత్పూరులో 14.8 మి.మీ., నవాబుపేటలో 9.4, అడ్డాకులలో 11.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఆగస్టులో సాధారణంగా 123.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. 10వ తేదీ వరకు 5.1 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదయింది. తేలికపాటి చినుకుల వల్ల అక్కడక్కడా కొంతమంది అన్నదాతలు మొక్కజొన్నకు యూరియాను అందిస్తున్నారు.

సైన్స్ ఉపాధ్యాయులకు నేడు అవగాహన సదస్సు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌పై శుక్రవారం జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు సదస్సుకు ఉపాధ్యాయులను పంపించాలని కోరారు. బీఈడీ కళాశాలలో మహబూబ్‌నగర్, హన్వాడ, గండీడ్, కోస్గి, నవాబుపేట సర్వశిక్ష అభియాన్ సమావేశ మందిరంలో అడ్డాకుల, మూసాపేట్, భూత్పూర్, జడ్చర్ల, మిడ్జిల్ రాజాపూర్, బాలానగర్, కోయిలకొండ మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు సదస్సు ఉంటుందని అన్నారు.

వేతనాలు పెంచకుంటే సత్తా చూపిస్తాం

పాలమూరు పురపాలకం, న్యూస్‌టుడే : ప్రభుత్వం తక్షణమే పురపాలికలు, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగ, కార్మికుల వేతనాలు పెంచి పర్మనెంట్ చేయాలని లేకుంటే కార్మికుల సత్తా ఏమిటో చూపిస్తామని తెలంగాణ పురపాలక ఉద్యోగ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. గురువారం మహబూబ్‌నగర్‌లో ఉమ్మడి జిల్లాల పురపాలక కార్మికుల సదస్సులో పాలడుగు భాస్కర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని దుయ్యబట్టారు. సెప్టెంబరు 1 నుంచి రాష్ట్రంలో జరగబోయే పురపాలక కార్మికుల సమ్మెకు ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. ఉద్యోగ సంఘాలకు నాయకత్వం వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ నియోజకవర్గంలోని మహబూబ్‌నగర్ పురపాలికలో ప్రభుత్వం జారీ చేసిన జీఓ 14 ను ఇక్కడి కమిషనర్ ఎందుకు అమలు చేయడం లేదో ప్రశ్నించకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 29, 30 తేదీల్లో రెండు రోజుల టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నామని, ఈ రెండు రోజుల్లో ముఖ్యమంత్రి స్పందించి కార్మికులకు వేతనాలు పెంచకుంటే సెప్టెంబరు 1వ తేదీ నుంచి వేతనాలు పెంచి పర్మనెంట్ చేసే వరకు సమ్మె కొనసాగించాలని కార్మికలోకానికి పాలడుగు భాస్కర్ పిలుపు ఇచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారన్నారు. సదస్సులో తెలంగాణ పురపాలక ఉద్యోగ, కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఖమర్‌అలీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి సి.వెంకటేశ్, ఉమ్మడి జిల్లాలోని వివిధ పురపాలికలు, నగర పంచాయతీల నుంచి వచ్చిన కార్మిక నాయకులు చెన్నయ్య, నర్సిములు, వెంకటేశ్, యాదమ్మ, ఎర్రనర్సింహులు, చిరంజీవి, సాయిలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

విద్యార్థి సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం : ఏబీవీపీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి నాయకులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : విద్యార్థుల సమస్యల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శ్రీధర్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. విద్యార్థుల పెండింగ్ ఉపకార వేతనాలు, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమస్యలపై ఆందోళన చేసిన విద్యార్థులపై నమోదు చేసిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని కోరారు. కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించి గాడిలో పెట్టకపోతే అసెంబ్లీ ముట్టడి చేపడతామన్నారు. కార్యక్రమంలో అంజి, శివ, మహేశ్, బాలు, నవీన్, సురేష్, శ్రీధర్, శ్రీకాంత్, వంశీ, గుణదీప్, రఘు, సుదర్శన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

కాసులపంట.. లాభాల తోట

- కరవును జయించిన యువరైతు
- నీటికుంట ఆధారంగా తీరిన ఎద్దడి



దానిమ్మతోటకు సాగునీరు అందిస్తున్న ఫాంపాండ్

న్యూస్‌టుడే, దేవరకద్ర

వరుస కరవుతో మూడేళ్లుగా వర్షాలు రాక భూగర్భజలాలు అడుగంటాయి. ఉన్న కాసింత భూమిని సాగు చేసుకుందామని రెండు బోర్లు వేయిస్తున్నా.. సాగుకు నీరు సరిపడే పరిస్థితి లేదు. గ్రామాలకు ప్రధాన సాగునీటి వనరుగా ఉన్న వాగులో మూడేళ్లుగా చుక్కనీరు పారలేదు. దీనికి తోడు ఇసుకాసురులు రాత్రింబగలు తేడా లేకుండా ఇసుకను తరలించడంతో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. అయినా ఆ రైతు వెనకడుగు వేయలేదు. ఆలోచించాడు. ప్రభుత్వ పథకాలను ఆరా తీశాడు. ఉద్యాన శాఖ తోడ్పాటుతో 50 శాతం రాయితీతో బిందు సేద్యం పరికరాలు మంజూరవడంతో ఫాంపాండ్ నిర్మించుకునేందుకు అవకాశం లభించింది. దీంతో రూ. 75 వేలు పెట్టుబడి పెట్టి రాయితీతో డ్రిప్ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నాడు. తనకున్న రెండెకరాల్లో దానిమ్మ తోట సాగు ప్రారంభించాడు. ఏటా రూ. 1 లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు పెట్టుబడిగా ఖర్చవగా రెండో ఏడాది తర్వాత నుంచి పంట దిగుబడి ప్రారంభమైంది.

మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం ముత్యంపల్లికి చెందిన జగదీశ్వర్ రెడ్డి వరుస కరవు నేపథ్యంలో భిన్నంగా ఆలోచించాడు. ఇన్నాళ్లు దేవరకద్ర మండలంలో కొనసాగిన ముత్యాలంపల్లి గ్రామం ప్రస్తుతం రెవెన్యూ పరంగా నూతన మండలాల ఏర్పాటులో భాగంగా అడ్డాకుల మండలం పరిధిలోకి వెళ్లింది. వివిధ ప్రభుత్వ పథకాలు మాత్రం దేవరకద్ర మండలం నుంచే అందుతున్నాయి. కరవు నేపథ్యంలో నీటి పొదుపు, సద్వినియోగం కోసం ఉద్యాన శాఖ మంజూరు చేసిన బిందు సేద్యం పరికరాలను సద్వినియోగం చేసుకున్నాడు.

ఖర్చు తగ్గించుకునేందుకు.. : కరవు నేపథ్యంలో ప్రభుత్వం కల్పించే పథకాలను వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నాడు జగదీశ్వర్‌రెడ్డి పేర్కొంటున్నారు. బిందు బిందువును ఒడిసి పట్టి అందిస్తూ సేంద్రియ వ్యవసాయానికి నడుం బిగించాడు. గోమూత్రం మిశ్రమంతో తయారు చేసిన జీవామృతం, వివిధ రకాల కషాయాలు, వేప, కానుగ తదితర గింజలను పొడి చేసి సేంద్రియ ఎరువులను తయారు చేసుకున్నాడు. డ్రిప్ పద్ధతిలో నీటితో పాటు సేంద్రియ ఎరువులను కలిపి అందించాడు. ఖర్చు గణనీయంగా తగ్గడంతో పాటు అధిక దిగుబడి రావడంతో ఆర్థికంగా లాభసాటిగా మారింది.



తోటకు నీరు చేరవేసే డ్రిప్పు వ్యవస్థ

విక్రయం ఇలా.. : రెండు ఎకరాలలో దానిమ్మ తోట సాగు చేస్తే ఏటా 12 నుంచి 18 టన్నుల వరకు పండించిన దానిమ్మను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో స్వదేశీ ఉత్పత్తుల బజార్‌లో, సేంద్రియ ఉత్పత్తులకు ఆదరణ, భారీ గిరాకీ ఉన్న హైదరాబాద్‌లోని దమాన్ ఆర్గానిక్ సంస్థకు విక్రయిస్తున్నాడు. ఏటా రూ. పది నుంచి రూ. 12 లక్షల వరకు ఆదాయం ఆర్జిస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్నాడు.

ఈ ఏడాది 12 టన్నుల దిగుబడి.. : ఎరువులకు రూ. వేలకు వేలు వెచ్చించకుండా సొంతంగా పోషించుకుంటున్న ఆవుల ఎరువుతోనే సేంద్రియ వ్యవసాయం చేస్తూ వస్తున్నాం. అదే పద్ధతిని దానిమ్మతోటను మూడేళ్లుగా సాగు చేస్తున్నాం.. మంచి లాభాలు రావడంతో కుటుంబం మద్దతు పూర్తిగా లభించింది. కరవును భరించలేక కొందరు వ్యవసాయానికే దూరమయ్యారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని నిర్ణయించాను. పంట దిగుబడి రాగానే సరైన మార్కెటింగ్ చేసుకోగలగాలి. ఈ ఏడాది 12 టన్నుల దానిమ్మ కాపు కాసింది. గతేడాది కిలో రూ.100 వరకు విక్రయించాం. ఈ ఏడాది కిలో రూ.20 నుంచి రూ.40 వరకు మాత్రమే ధర లభించింది. అయినా ఖర్చులు తీసివేయగా రూ 2. లక్షల ఆదాయం వచ్చింది. ధరలు ఆశించినంత ఉంటే పంటకు రూ. 5 లక్షల నుంచి రూ. 8 లక్షల వరకు సంపాదించవచ్చు.

- జగదీశ్వర్‌రెడ్డి, ముత్యాలంపల్లి



ఏపుగా పండిన పంటను చూపుతున్న యువరైతు జగదీశ్వర్‌రెడ్డి



కొత్త బంగారులోకం.. తొలి అడుగు కీలకం

ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు కోటి ఆశలతో, నూతన ఉత్సాహంతో ఇంజినీరింగ్, వైద్య ఇతర ఉన్నత విద్యాభ్యాసానికి కళాశాలల్లో అడుగుపెట్టారు. నూతన విద్యార్థులతో కళాశాల ప్రాంగణం కళకళలాడుతోంది. కొత్త విధానం, కొత్త ప్రపంచం స్వాగతం పలుకుతుండటంతో జీవిత లక్ష్యానికి విద్యార్థులు మరింత చేరువయ్యారు. ఉన్నత విద్య ఇంటర్ విద్యతో పోల్చితే భిన్నంగా ఉంటుంది. మొదటి నుంచి ప్రణాళికాబద్ధంగా చదివితేనే కార్యసాధకులుగా కన్నవారి కలల సాకారం చేయవచ్చు. ఇక్కడ తప్పటడుగులు వేసినా.. నిర్లక్ష్యం చేసినా భవిష్యత్తు అంధకారం అవుతుంది. ఇష్టమైన కోర్సులో రాణిస్తే చక్కని కొలువు సొంతమవుతుంది. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఫార్మసీ, వైద్యవిద్యలో చేరిన నూతన విద్యార్థుల కోసం 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

- సాంకేతిక మార్పులను అందిపుచ్చుకోవాలి
- మొదటి నుంచి పాఠ్యాంశాలపై పట్టు అవసరం
- ఆంగ్లంపై గురి.. తప్పనిసరి

న్యూస్‌టుడే, దేవరకద్ర గ్రామీణం

ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో సివిల్, ఈఈఈ, మెకానికల్, సీఎస్‌సీ, ఈసీఈ విభాగాల్లో విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి విభాగంలో 60 సీట్లు ఉండగా రెండు కళాశాలల్లో కలిపి 600 సీట్లు ఉన్నాయి. విద్యార్థులు కష్టపడి చదివి ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లను సాధించారు. కొత్త విద్యా సంవత్సరంలో సుమారు 400 మంది విద్యార్థులు కళాశాలల్లో నూతనంగా చేరారు. ఏటా ఇంజినీరింగ్ కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు. కాని విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించకపోవటంతో వందలాది మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారుతున్నారు.



గ్రంథాలయంలో ఇంజినీరింగ్ విద్యార్థులు

విద్యార్థులు పాటించాల్సిన అంశాలు ఇవీ..

- మొదటి ఏడాది తరగతులకు హాజరవుతున్న కొందరు విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి రావటం ఆంగ్ల భాషపై పట్టులేదన్న అపనమ్మకంతో ఇబ్బందులు పడుతుంటారు. దీన్ని అధిగమిస్తే ప్రాంగణ నియామకాల్లోను సత్తా చాటవచ్చు.
- ఆంగ్ల భాషలో మొదటి నుంచి సాధన చేసి అనర్గళంగా మాట్లాడేలా చొరవ తీసుకోవడం తప్పనిసరి. స్నేహితులతో ఆంగ్లంలో మాట్లాడటం ద్వారా భయం తొలగి పోతుంది.

వనరులను వినియోగించుకోవాలి.. : కళాశాలలో అందుబాటులో ఉన్న గ్రంథలయాలు, కంప్యూటర్ ల్యాబ్, ప్రయోగశాలలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. ఆన్‌లైన్ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ప్రశ్నపత్రాలను విద్యార్థులు కళాశాలలో చేరిన ఏడాది నుంచి సాధన చేస్తే అలవాటుగా మార్చుకుంటే మెరుగైన ఫలితాలను సాధించవచ్చు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి.. : ఇంజినీరింగ్, వైద్యవిద్యలో పరీక్షల వ్యవధిలో తక్కువ సమయంలో ఎక్కువ విషయపరిధిలు ఉంటాయి. వాటిపై ఎక్కువ అవగాహన పెంచుకోవటంతో పాటు, ఉత్తమ ఫలితాలను సాధించాలంటే తప్పనిసరిగా ప్రణాళిక ప్రకారం చదవాలి. సమయాన్ని వృథా చేయకూడదు. తరగతిగదిలో అధ్యాపకులు చెప్పిన అంశాలపై ఎప్పటికప్పుడు పట్టు సాధించాలి. మొదటి ఏడాదిలో చేరిన విద్యార్థులు కంప్యూటర్‌పై పూర్తి అవగాహన కల్పించుకోవాలి. ఆంగ్ల భాషపై ఎక్కువ పట్టును సాధిస్తే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు.

ఉమ్మడి జిల్లాలో విద్యార్థుల వివరాలు ఇలా.. : ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు ఇంజినీరింగ్ కళాశాలల్లో సుమారు 2800 మంది విద్యార్థులు ఉండగా, 9 పాలిటెక్నిక్ కళాశాలల్లో 7,740 మంది విద్యార్థులు, 13 ఐటీఐ కళాశాలల్లో 1200 మంది, రెండు ఫార్మాసీ కళాశాలల్లో 540 మంది విద్యార్థులు చదువుతున్నారు. మొత్తం 26 కళాశాలల్లో 12,280 మంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారు.

వృత్తిపరమైన కోర్సు	విద్యార్థుల సంఖ్య
ఇంజినీరింగ్	2800
పాలిటెక్నిక్ కోర్సు	7740
ఐటీఐ	1200
ఫార్మసీ	540

ఇక్కడే ఉద్యోగావకాశాలు .. : ఉమ్మడి పాలమూరు జిల్లాలో చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమలు సుమారు 80 వరకు ఉన్నాయి. వృత్తిపరమైన సాంకేతిక కోర్సుల్లో చదివే విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే చక్కని ఉద్యోగం సొంత జిల్లాలోనే సాధించే వీలుంది.. 12వేలకు పైగా విద్యార్థులు సాంకేతిక కోర్సులు చదువుతుండగా సుమారు 4 వేల వరకు ఉన్నత విద్యను పూర్తి చేసి బయటకు వస్తున్నారు. వారిలో ఏటా 1200 మంది వరకు ఉద్యోగాలను పరిశ్రమల్లో పొందుతున్నారు. మిగిలిన వారు చిన్న చిన్న ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొందరు ఇంజినీరింగ్ రంగంలో ఉన్న పోటీని తట్టుకోలేక వెనకబడిపోతున్నారు. సృజనాత్మకత, భాషా ప్రావీణ్యం సాధించగలిగితే కలల కొలువు సొంతం చేసుకోవచ్చు.



నూతన ఆవిష్కరణలు అవసరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంజినీరింగ్ విద్యార్థులు చదవటమే కాకుండా ఆలోచనా దృక్పథనంలోను మార్పు రావాలి. తమలోని మేథస్సును ఉపయోగించి నూతన ఆవిష్కరణలు చేసే దిశగా తోటి విద్యార్థులతో పోటీ పడాలి. అప్పుడే మంచి ఫలితాలతో పాటు నూతన ఆవిష్కరణలకు నాంది పలకవచ్చు.

- తేజవర్ధన్, అధ్యాపకులు



భాషపై పట్టును సాధించాలి.. : ఇంజినీరింగ్ చదివే విద్యార్థులలో చాలా మంది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవారు ఉంటారు. దీనికి తోడు తెలుగు మాధ్యమంలో చదివి వచ్చిన వారే అధికం.. వీరికి ఆంగ్ల భాషపై సరైన అవగాహన లేక ఇబ్బందులు పడుతుంటారు. మొదటి నుంచి ఆంగ్ల భాషపై పట్టును సాధిస్తే మంచి ఫలితాలను సాధించటంతో పాటు, జీవిత గమ్యాన్ని చేరుకుంటారు.

- సుధాకర్, అధ్యాపకులు



తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి.. : ఉరకలెత్తే వయసులో ఉన్న విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే చదువుపై వారు ఆసక్తిని కనబర్చుతారు. కళాశాలలో బోధించిన అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకోవాలి. విద్యార్థులు కళాశాలలో ఉన్న వనరులను వినియోగించుకోవాలి. ప్రాంగణ ఎంపికల సమయంలో కష్టపడి చదివి అన్ని విషయపరిధులపై పట్టును సాధించాలి. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. కంప్యూటర్ పరిజ్ఞానం, భాషలపై పట్టును సాధిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు.

- సుధాకర్, డీన్, స్విట్స్ కళాశాల

ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం : ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్య (ఇంజినీరింగ్, ఫార్మా, వైద్య విద్య)లో అడుగుపెట్టడం వల్ల ఆంగ్లంలో విషయపరిధిలు ఉండటం వల్ల ఒత్తిడికి గురి అవుతారు. కొత్త సహచరులతో స్నేహపూర్వకంగా ఉంటూ ఒత్తిడిని అధిగమించే ప్రయత్నం చేస్తుండాలి. అధ్యాపకులు బోధించిన అంశాలను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ ఉత్సాహంగా, ఉల్లాసంగా పరీక్షలకు సిద్ధం కావాలి. ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం సిద్ధం చేసుకుంటే లక్ష్యాన్ని సులువుగా సాధించవచ్చు.

- ఆచార్య శ్రీనాథాచారి, పాలమూరు విశ్వవిద్యాలయం



బాస్కెట్‌బాల్‌లో బాలికల మెరుపు

ప్రస్తుత పరిస్థితుల్లో చాలామంది తల్లిదండ్రులు ఆడపిల్లలను కేవలం చదువుకే పరిమితం చేస్తున్నారు. వారికి ఇష్టమైన రంగంలో రాణించేందుకు ప్రోత్సాహం అతికొద్ది మంది నుంచి లభిస్తుంది.. అలాంటి పరిస్థితుల్లో తమకు ఇష్టమైన బాస్కెట్‌బాల్ క్రీడలో తల్లిదండ్రుల పోత్ర్సాహంతో రాణిస్తూ ఏకంగా జాతీయ స్థాయి వరకు ఎదిగారు. తమకు మరింత ప్రోత్సాహం అందిస్తే భారత మహిళల బాస్కెట్‌బాల్ జట్టు తరఫున అంతర్జాతీయ స్థాయి పోటీల్లోనూ మువ్వన్నెల పతాకం ఎగరేస్తామని గర్వంగా చెప్పుకొంటున్నారు. బాలికలైనా మైదానంలో మెరుపు తీగలా కదులుతూ ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తూ జిల్లా, తెలంగాణ రాష్ట్ర జట్లకు విజయాలు అందిస్తున్నారు.

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ క్రీడలు



బాస్కెట్‌బాల్ సాధనలో బాలికలు

అయిదు జాతీయస్థాయి టోర్నీల్లో ప్రతిభ : మహబూబ్‌నగర్‌లో పదో తరగతి చదువుతున్న కె.జ్యోతి బాస్కెట్‌బాల్‌లో గత నాలుగేళ్లుగా నిలకడగా రాణిస్తున్నారు. నిత్యం ఉదయం సాయంత్రం స్టేడియంలోని డీఎస్ఏ శిక్షకుడు ఖలీల్ వద్ద సాధన చేస్తూ జాతీయ స్థాయికి ఎదిగారు. ఏకంగా అయిదు జాతీయ స్థాయి టోర్నీల్లో తెలంగాణ జట్టు తరఫున ప్రతిభ చాటిన ఆమె విజయాల్లో భాగస్వామి అవుతున్నారు. పంజాబ్ లూథియానాలో, ఉత్తరప్రదేశ్ నొయిడాలో 2016లో నిర్వహించిన జాతీయ పోటీల్లో ప్రతిభ చాటారు. 2017 హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన యూత్ నేషనల్స్ బాస్కెట్‌బాల్‌లో ప్రతిభ చాటిన ఆమె ఇప్పటి వరకు 13 వరకు రాష్ట్రస్థాయి టోర్నీల్లో పాల్గొన్నారు. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాలన్నదే తన తపన అని చెబుతున్నారు.



జ్యోతి

జాతీయ స్థాయిలో ఘనత : ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎ.రిషితారెడ్డి స్టేడియంలో శిక్షకుడు ఖలీల్ సాధనలో రాటుదేలారు. గత ఏడాది కర్ణాటక మైసూరులో జరిగిన సీనియర్స్ జాతీయస్థాయి టోర్నీలో ప్రతిభ చాటిన ఆమె తెలంగాణ జట్టు నాలుగో స్థానం నిలపడంలో కీలకపాత్ర పోషించారు. పది వరకు రాష్ట్రస్థాయి టోర్నీల్లో రాణించిన ఆమె కరీంనగర్‌లో మూడు, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, జగిత్యాలలో రెండు, హైదరాబాద్‌లో మూడు, సంగారెడ్డిలో ఒక టోర్నీలో జిల్లా జట్టు తరఫున పాల్గొన్నారు. రాబోయే ఎస్‌జీఎఫ్ అండర్-19 టోర్నీ కోసం సాధన చేస్తున్నట్లు పేర్కొన్నారు.



రిషితారెడ్డి

భారత జట్టుకు ఆడతా... : మహబూబ్‌నగర్‌కు చెందిన పి.అర్చిత పదో తరగతి చదువుతున్నారు. నాలుగేళ్లుగా స్టేడియం మైదానంలో ఉదయం సాయంత్రం సాధన చేస్తూ రెండు జాతీయ, 13 వరకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. 2016 హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి ఖేలో ఇండియా టోర్నీలో తెలంగాణ జట్టుకు నాలుగో స్థానం రావడంతో తన వంతు పాత్ర పోషించారు. రాష్ట్రస్థాయి టోర్నీల్లో అసమాన ప్రతిభ చూపిన ఆమె. హైదరాబాద్‌లో జరిగిన సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టు ఛాంపియన్‌షిప్ సాధించడంలో ఈమె పాత్ర కూడా ఉంది. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తానని రైల్వేలో ఉద్యోగం సాధించాలన్నదే తన ధ్యేయమని పేర్కొంటున్నారు అర్చిత.



అర్చిత

- జాతీయస్థాయిలో ప్రతిభ
- నాలుగేళ్లుగా నిరంతర సాధన

జాతీయ స్థాయిలో ప్రతిభ : మహబూబ్‌నగర్‌కు చెందిన జి.స్వర్ణ పదో తరగతి చదువుతున్నారు. నాలుగేళ్లుగా బాస్కెట్‌బాల్‌లో ప్రతిభ చాటుతున్న ఆమె గత ఏడాది జరిగిన జాతీయ స్థాయి టోర్నీలో ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి ఖేలో ఇండియా అండర్-17 టోర్నీలో తెలంగాణ తరఫున పాల్గొని రాణించారు. ఖమ్మం, నల్గొండ, కరీంనగర్‌లో మూడు, నిజామాబాద్, జగిత్యాలలో -3, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లో జరిగిన మూడు టోర్నీల్లో రాణించారు. క్రీడా కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధిస్తానని చెప్పిన ఆమె అంతర్జాతీయ క్రీడాకారిణిగా గుర్తింపు సాధించాలన్నదే తన ధ్యేయమని చెప్పారు. ఉదయం, సాయంత్రం నాలుగు గంటల పాటు శిక్షణతోనే రాణిస్తున్నానని తెలిపారు.



జి.స్వర్ణ



సుద్ద ముక్కలతో రమేష్‌రాజు తయారు చేసిన చిత్రాలు

కళాత్మకం.. రమేశ్ రాజసం

- తాతయ్య ప్రోత్సాహం
- సుద్దముక్కలతో అద్భుత ఖండాలు
- కుంచె నుంచి జాలువారుతున్న చిత్రాలు

న్యూస్‌టుడే, కొత్తకోట గ్రామీణం

చిన్నప్పుడు పత్రికల్లో వచ్చిన చిత్రాలను చూసి వాటిని అలాగే గీయడం నేర్చుకున్నాడు. చిన్నారిని తాతయ్య ఆ విద్యార్థిని పాఠశాలకు తీసుకెళ్లి ఎప్పుడూ పిచ్చి గీతలు గీస్తున్నాడంటూ తరగతి ఉపాధ్యాయుడికి ఫిర్యాదు చేశాడు. పత్రికలో ఉన్న బొమ్మలను అచ్చుగుద్దినట్లు గీస్తుండటంతో ఆ ఉపాధ్యాయుడు ఒకింత ఆశ్చర్యపోయాడు. ఓ రోజు తాతయ్యను పిలిచి నీ మనుమడిలో ఉన్న ప్రతిభ అద్భుతమైందని ప్రోత్సహించడం మంచిదని చెప్పడంతో తాతయ్య తన మనుమడికి కావలసిన రంగులు, కాగితాలను ఇప్పించాడు. చిత్రకారుడిగా ఎదిగేందుకు అలా తాతయ్య సహకరించినట్లయింది. తాత కృష్ణయ్య ప్రోత్సాహంతో ఇంతింతై.. అన్న చందంగా ముందుకు సాగిన మనుమడు వి. రమేశ్ రాజు తాను గీసిన చిత్రాలతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకున్నాడు. సుద్ద ముక్క కనిస్తే చాలు అది తన చేతుల్లో అందమైన బొమ్మగా రూపుదిద్దుకోవాల్సిందే.. కుంచె పడితే చాలు అందమైన చిత్రం ఆవిష్కరించాల్సిందే.. కొత్తకోట మండల కేంద్రానికి చెందిన వి.రమేష్ రాజు సుద్దముక్కలతో అద్భుతాలు.. కుంచెతో అందమైన చిత్రాలు గీస్తూ తనకు తానే సాటి అని నిరూపించుకుంటున్నాడు.



రమేష్ రాజు

సుద్ద ముక్కలతో.. : సుద్ద ముక్క కనిపిస్తే ఎవరైనా ఏమి చేస్తారు.. దానిని గిల్లి, గిల్లి పడేస్తారు. కాని రమేష్‌రాజు మాత్రం దానికి అందమైన రూపాన్నిస్తాడు. అలా సుద్ద ముక్కలతో తాజ్‌మహల్, చార్మినార్, బుద్ధ, రాధకృష్ణ, అశోక స్తూపం, గొలుసు, మక్కామసీద్, చైనా వాల్, కోలోజియం ఆఫ్ రోమ్, క్రైస్ట్ రీడీమర్, ఫిట్రా వంటి చారిత్మక ప్రాంతాలు ఆయన చేతుల్లో చిత్రాలుగా ప్రాణం పోసుకున్నాయి.

కుంచె పడితే.. : వృత్తి చిత్రలేఖన ఉపాధ్యాయుడిగా కొత్తకోట బాలికల ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న రమేశ్ రాజు సుద్ద ముక్కలతోనే కాదు కుంచెతో కూడా వాటర్, ఆయిల్, కాన్వాస్ గుడ్డ మీద అద్భుతమైన చిత్రాలను గీస్తాడు. కుంచెతో భారత దేశ సంస్కృతీ, సంప్రదాయలకు విలువనిచ్చే చిత్రాలను గీయడంతో పలువురి ప్రశంలందుకున్నాడు. దేవుళ్లు, ప్రకృతి అందాలు, పల్లెలు, శ్రావణ బెల్గాం, హంపీ, అజంతా 19, బెలూర్ దేవాలయం, సోమాద్‌పూర్ వంటి ఆలయాల చిత్రాలను అద్భుతంగా గీశాడు.


చిత్రాలతో పాటు... : కుంచె నుంచి చిత్రాలు జారువారినా పుస్తకాల ముఖచిత్రాలను సైతం రూపొందిస్తాడు. పాలమూరు ప్రముఖ సాహితీ వేత్త కపిలవాయి లింగమూర్తి రాసిన పామర సాంస్కృతం బాలనారాయణ రాసిన అవుట్ పేషెంట్ వంటి పుస్తకాలకు ముఖ చిత్రాలను గీసి ఇచ్చాడు. వివిధ అంశాలు, సంస్థలకు లోగోలను కూడా తయారు చేస్తుంటాడు.

తాత జ్ఞాపకార్థం.. : తాను చిత్రకారుడిగా గుర్తింపు పొందేందుకు తాతయ్య కృష్ణయ్య చూపిన చొరవ అందించిన ప్రోత్సాహం మరిచిపోకుండా ఉండేందుకు తాతయ్య ప్రతిరూపాన్ని మట్టితో తయారు చేసి ఇంట్లో అలంకరించాడు. ఇంట్లో వివిధ రమేశ్ చేసిన మట్టి బొమ్మలు అలరిస్తాయి.



ఇండియా, బుక్ ఆఫ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డులు





కుంచె నుంచి జాలు వారిన చిత్రాలు.. పుస్తకాలపై ముఖచిత్రాలు



జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం.. : నేను మూడో తరగతి చదువుతున్నప్పటి నుంచే పత్రికల్లో వచ్చే బొమ్మలను గీసే వాడిని..ఉపాధ్యాయుడి సూచనలతో మా తాతయ్య కృష్ణయ్య నన్ను బొమ్మలు వేసేందుకు బాగా ప్రోత్సహించారు. ఆయన చొరవతోనే ఈ రోజు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకోగలిగాను. ఎప్పటికైన జాతీయ స్థాయిలో మంచి చిత్రకారుడిగా గుర్తింపుపొందాలనుకుంటున్నాను.

- వి.రమేష్ రాజు, చిత్రలేఖనం ఉపాధ్యాయులు, కొత్తకోట

హాయ్ బుజ్జీ!!

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బ
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!



శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- **తోట తిరుపతిరావు,** విశాఖపట్నం



తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- **మంగళపెల్లి కొమురయ్య,** తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- **ఎం. నాగభూషణం,** మహబూబ్‌నగర్

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- **అబ్దుల్ కలాం**

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

ఐదు తేడాలు కనుక్కోండి





పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- **ఆర్. టీనా శ్రీభవిష్య,** విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- **బి. రాజేశ్వర్,** పొన్కల్

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

నిర్లక్ష్యానికి పరాకాష్ఠ

60 ఎకరాల్లో నీట మునిగిన పంటలు.. ఆందోళనలో అన్నదాతలు



నీట మునిగిన పంటల్ని పరిశీలిస్తున్న భాజపా నాయకులు

కొత్తకోట, న్యూస్‌టుడే : భీమా ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం ఏపాటిదో కళ్లకు కట్టే సంఘటన చోటు చేసుకుంది. వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిధిలోని ఏనుకుంట జలాశయం వద్ద రంగసముద్రానికి నీరు తరలించే గేటు ఎత్తని కారణంగా 60 ఎకరాల వరి పంట నీటమునిగి రైతు గుండెలు బాదుకునేలా చేశారు. ఎన్నో రోజులుగా ఏనుకుంట ప్రధాన గేట్ల మరమ్మతు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా.. పట్టించుకోక పోవడంతో ఈ పరిస్థితి ఎదురైంది. రామన్‌పాడ్ జలాశయం నుంచి భీమా రెండో దశ లిఫ్ట్ ద్వారా ఏనుకుంటకు నీరు అందుతుండగా నీటిని రంగసముద్రానికి తరలించే గేటు పనిచేయని కారణంగా చిన్న గేట్ల ద్వారా నీటిని తరలిస్తున్నారు. ఈ క్రమంలో జలాశయంలో నీరు ఎక్కువై అలుగు పారడంతో సమస్య తలెత్తింది. అలుగు నీరు వెళ్లేందుకు పాటు కాల్వ తవ్వక పోవడంతో వడ్డెవాట గ్రామానికి చెందిన రైతులు భాస్కర్‌గౌడ్, యుగంధర్, చెన్నకేశవులు, ఎర్ర బీసన్న, చెన్నకేశవులు తదితరులు ఇప్పుడిప్పుడే నాటుకున్న వరి పంట పొలాలు చెరువులయ్యాయి. నాటిన నారంతా మునిగేలా పొలాలన్నీ గురువారం ఉదయానికే జలమయమయ్యాయి. ఉదయం పంటచేను వద్దకు వెళ్లిన రైతులు పరిస్థితిని గమనించి లబోదిబోమంటూ తహశీల్దార్ రాజేందర్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే ఆయన పంట చేన్లను పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని హామీ ఇచ్చారు. పంటలు పూర్తిగా చేతికి వచ్చేలా లేదని అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు.



గేట్ల మరమ్మతు చేస్తున్న సిబ్బంది

● విషయం తెలుసుకున్న భాజపా, సీపీఎం కార్యకర్తలు సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. భాజపా కిసాన్ మోర్చా జిల్లా నాయకులు రాంమోహన్‌రెడ్డి, మాధవరెడ్డి, సురేష్ తదితరులు రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు నిక్సన్, మండ్ల రాజు తదితరులు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పాటు కాల్వ నిర్మించి మరో సారి ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

గిరిజనులు అన్నిరంగాల్లో పురోగమించాలి

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా.లక్ష్మారెడ్డి



రథయాత్రను ప్రారంభిస్తు న్న మంత్రి లక్ష్మారెడ్డి

బాలానగర్, న్యూస్‌టుడే : మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులు విద్యతోపాటు అన్ని రంగాల్లో పురోగమించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. జగదంబ సంత్‌సేవాలాల్ మహారాజ్ ధర్మప్రచార రథయాత్రను గురువారం బాలానగర్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలో ప్రచార రథంలోని జగదాంబ మాతకు పూజలు చేశారు. అనంతరం పెద్దాయపల్లి స్టేజీపై ఉన్న గిరిజనుల ఆరాధ్యదైవం వస్‌రాం భుక్యా ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మద్యపానం, ఇతర సమస్యల నుంచి గిరిజనులు బయటపడాలని, పిల్లలను బాగా చదివించాలని కోరారు. ఈ దిశగా స్ఫూర్తిని నింపటమే సంత్ సేవాలాల్ రథయాత్ర లక్ష్యమని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధనోద్యమంలో గిరిజనులు అత్యధికంగా పాల్గొన్నారని, వారికి ఫలాలు కూడా అదేస్థాయిలో అందించాలని ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో పెద్దపీట వేస్తోందని తెలిపారు. బంజారాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే రిజర్వేషన్లను 12 శాతానికి పెంచినట్లు చెప్పారు. సాగు, తాగు నీటి ప్రాజెక్టులు పూర్తయితే మొదటగా లబ్ధిపొందేది గిరిజనులేనని పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని గిరిజన ఆవాస ప్రాంతాల్లో బీటీ రహదారుల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 16 కోట్లు ఖర్చుచేస్తోందని, బాలానగర్ మండలంలోని గిరిజన తండాలకు బీటీ రోడ్ల ఏర్పాటుకు రూ. 6.50 కోట్లు ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. సేవాలాల్ రథయాత్ర మహారాష్ట్ర, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల గుండా కొనసాగిందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సాగుతుందని శివరాం, భోజ్ మహారాజ్ తెలిపారు. గిరిజనుల్లో చైతన్యం కోరుతూ రూ. 25 లక్షలు ఖర్చుచేస్తూ రథయాత్రను చేపట్టిన దుందిగల్ రాజునాయక్‌ను మంత్రి లక్ష్మారెడ్డి సన్మానించారు. ఎంపీపీ భాగ్యమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, ఆర్. కోదండరామిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, డాక్టర్ రాంసింగ్, వెంకటాచారి, చెన్నారెడ్డి, వాల్యానాయక్, వెంకట్‌నాయక్, సేవ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

14న హోంమంత్రి రాక

కొత్తకోట, న్యూస్‌టుడే : వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి వస్తున్నట్లు తెరాస పార్టీ నాయకులు భీసం చెన్నకేశవరెడ్డి తెలిపారు. గురువారం కొత్తకోటలో పార్టీ కార్యాలయంలో కార్యక్రమ ఏర్పాట్లపై పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. కొత్తకోటకు ఐపీడీసీ ద్వారా మంజూరైన 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం భూమి పూజలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి మంత్రి పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు గాడీలప్రశాంత్, కొండారెడ్డి, సీడీసీ ఛైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, అస్కాని శ్రీనివాసులు, మిసేక్, మోహన్‌కుమార్, బాబురెడ్డి, నాగన్నసాగర్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

జులై 1 తరవాత ఆమోదం పొందిన పనులకు జీఎస్టీ

వీసీలో పంచాయతీరాజ్ రాష్ట్ర ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్ పనులు జులై 1 అనంతరం ఆమోదం పొందినవాటికి జీఎస్టీ వర్తిస్తుందని రాష్ట్ర ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన హైదరాబాదు నుంచి జిల్లా అధికారులతో వీసీ నిర్వహించారు. జూన్ 31లోపు అనుమతులు పొందిన వాటికి జీఎస్టీ వర్తించదని తెలిపారు. పంచాయతీరాజ్ పరిధిలో మండల, నియోజకవర్గ రహదారులు, నాబార్డు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద మంజూరైన పనుల పురోగతిపై సమీక్షించారు. జిల్లాలో చేపట్టిన పనులు, వాటి ప్రగతి నివేదికలపై పంచాయతీరాజ్ ఎస్‌ఈ రఘు, డీఈ అశోక్ రాష్ట్ర అధికారులకు నివేదించారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ ఈఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు

ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్

ముగ్గురు ఉపాధ్యాయులకు ఒకరోజు జీతంలో కోత



మానవపాడులో కస్తూర్బా పాఠశాలలో దస్త్రాలను పరిశీలిస్తున్న డీఈవో వేణుగోపాల్

అమరవాయి (మానవపాడు)న్యూస్‌టుడే : సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తే చర్యలు తప్పవని డీఈవో వేణుగోపాల్ హెచ్చరించారు. గురువారం జోగులాంబ జిల్లా మానవపాడు మండలం అమరవాయి, మానవపాడు పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అమరవాయి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయన ఉదయం తనిఖీ చేయగా ప్రార్థన సమయానికి ప్రధానోపాధ్యాయులు వినయ్‌కల్యాణ్ రాకపోవడంతో ఆయనను సస్పెండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రార్థన మొదలైన తర్వాత ముగ్గురు ఉపాధ్యాయులు రావడంతో వారికి ఒకరోజు జీతంలో కోత విధిస్తున్నామన్నారు. పాఠశాలలో సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు సక్రమంగా లేదని, విద్యార్థుల ప్రతిభ కూడా అంతంత మాత్రంగానే ఉందని ఉపాధ్యాయులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువు చెప్పడానికి వస్తున్నారా లేక పాఠశాలలో కాలక్షేపం చేయడానికి వస్తున్నారా అంటూ ప్రశ్నించారు. దస్త్రాల నిర్వహణ కూడా సక్రమంగా లేకపోవడంతో ఆయన ఉపాధ్యాయుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాఠశాలకు 8:45 గంటలకు హాజరు కావాలని తప్పకుండా ప్రతి రోజు పార్థనలో ఉండాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు వెనబడిన విద్యార్థులపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శివప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు చిన్నయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి



చిన్న రాములు మృతదేహం

ధన్వాడ, న్యూస్‌టుడే : మండలంలోని పాతపల్లి గ్రామానికి చెందిన చిన్న రాములు(35) గొర్రెల కాపరి బుధవారం సాయంత్రం మెదక్ జిల్లాలోని రామాయంపేట వద్ద జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం సంఘటన వివరాలిలా ఉన్నాయి. రామాయంపేట పట్టణం సమీపంలోని గొర్రెల మంద వద్ద ఉన్న చిన్న రాములు సాయంత్రం సరుకుల కోసమంటూ మిగతా వారితో కలిసి ద్విచక్ర వాహనంపై వచ్చాడు. సరుకుల్ని తీసుకొని తిరిగి వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చిన్న రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు హుటాహుటిన రామాయంపేట వెళ్లారు. పోస్టుమార్టం అనంతరం గురువారం సాయంత్రం శవాన్ని పాతపల్లి తీసుకొచ్చి ఖననం చేశారు. మృతుడికి భార్య ఆశమ్మతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

పాము కాటుకు యువకుడి బలి

మొగ్ధుంపూర్(ఊట్కూరు), న్యూస్‌టుడే : పాము కాటుకు యువకుడు బలైన సంఘటన మండలంలోని మొగ్ధుంపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మొగ్ధుంపూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్(26) బుధవారం మధ్యాహ్నం పొలం పనులు చేసుకుంటుండగా పాము కాటు వేసింది. బిజ్వార్ గ్రామంలో నాటు వైద్యం చేయగా, బుధవారం సాయంత్రం అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో నారాయణపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి ఈ మధ్య కాలంలో వివాహమైంది. వెంకటేశ్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కుశలన్న మృతదేహం

చాగాపురం (ఇటిక్యాల), న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన చాగాపురం శివారులో చోటు చేసుకుంది. ఎస్‌ఐ జగదీష్ కథనం ప్రకారం.. కుశలన్న (35) బోరు బండి కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అందులో భాగంగానే పనులు ముగించుకొని బుధవారం రాత్రి గద్వాల నుంచి గ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలు దేరాడు. గ్రామం సమీపంలో రహదారిపై మిషన్ భగీరథలో భాగంగా తవ్విన గుంతను తప్పించ బోయి అదుపుతప్పి రహదారి పక్కనున్న కల్వర్టును ఢీ కొట్టాడు. తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పురుగుమందు తాగి మార్కెట్ డైరెక్టర్ ఆత్మహత్య



రవీందర్‌యాదవ్(పాత)

కల్వకుర్తి పట్టణం, న్యూస్‌టుడే : కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రవీందర్‌యాదవ్ (45) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు.. పట్టణానికి చెందిన రవీందర్ యాదవ్ రోజువారిగానే తన పనుల నిమిత్తం బుధవారం సాయంత్రం ఇంటి నుంచి బయలుదేరాడు. రాత్రి వరకు తన స్నేహితులతో గడిపి అందురూ వెళ్లిపోయాక పట్టణ సమీపంలోని తన వ్యవసాయ పొలం వద్దకు మద్యం, పురుగుమందు తీసుకెళ్లి తాగాడు. రాత్రి పొద్దుపోయాక కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పొలం వద్ద ఉన్నానని.. ఆత్మహత్య చేసుకుంటున్నానని సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే అక్కడికి చేరుకొని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. కొంతకాలంగా చిట్టీల వ్యాపారం చేస్తున్నాడని.. అందులో నష్టాలు రావడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని బంధుమిత్రులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసున మోదు చేసినట్లు ఎస్సై జలంధర్‌రెడ్డి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, తెరాస నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, నగరపంచాయతీ కౌన్సిలర్లు పరామర్శించారు.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరిజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకనాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదార్‌నాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మ్‌నిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాళ్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీఖ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్‌ని' అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేద్కర్

44. 1901 లో కోరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలన యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరిజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus

8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million

13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India

16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

అత్యాధునిక వసతులతో కలెక్టరేట్ సమీకృత భవనం

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : అత్యాధునిక వసతులతో కలెక్టరేట్ సమీకృత భవన నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టరేట్ నిర్మాణం కోసం నాలుగు ప్రాంతాల్లో స్థలాన్ని పరిశీలించామని అన్నారు. వీరన్నపేట, పాల్‌కొండ, క్రిష్టియన్‌పల్లి, దివిటిపల్లి ప్రాంతాల్లో ఇరవై ఎకరాల స్థలంను గుర్తించడం జరిగిందని చెప్పారు. అన్ని శాఖలు ఒకే భవనంలో ఉండబోతున్నాయని తెలిపారు. రూ.38 కోట్ల వ్యయంతో వీటి నిర్మాణాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. స్థలాన్ని ముఖ్యమంత్రి కార్యాలయ ఇంజినీర్లతోపాటు వాస్తు నిపుణులు పరిశీలన చేసిన తరవాత తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ భవనాన్ని అలాగే ఉంచుతామని, ఆ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలపై పర్యవేక్షణ ఎక్కడ? : ఎస్ఎఫ్ఐ

పాలమూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ కళాశాలలపై ప్రభుత్వం పర్యవేక్షణ చేయడం లేదని, అందుకే అనేకమంది అమాయక విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలల్లో అధిక ఫీజులు పెట్టి విద్యార్థులను తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపించారు. కాని ఇంటర్ బోర్డు అధికారులు అటువైపే వెళ్లడం లేదన్నారు. చిన్న గదుల్లో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, నాయకులు కురుమూర్తి, అంజి, రాము, తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణ అవార్డుల కోసం దరఖాస్తులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ప్రేరణ (ఇన్‌స్పైర్) అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవడంతోపాటు ప్రయోగాలను రూపొందించి ప్రదర్శించాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు సమస్యలు ఉన్న వారు డీఈవో కార్యాలయానికి వచ్చి చేసుకోవచ్చని అన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్లా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా.5:00 రా.11:00)
- ★ ఆయుష్ (ఉ.6:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ.8:30, మ.1:00, సా.6:00, రా.8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ.9:00, 11.00, మ.3:30, రా.7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ.10:30, మ.1:30, 3:00, రా.9:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హోమియో - (మ.2:00, రా.7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, సా.4:00, రా.9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

SVBC — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

మా — ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO — ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ

పత్తి సాగులో సమస్యగా మారి, దిగుబడులను ప్రభావితం చేస్తున్న చీడపీడలను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చని దుగ్గొండి వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. బీటీ పత్తి సాగులోకి వచ్చాక కాయతొలిచే పురుగుల ఉధృతి తగ్గి, రసం పీల్చే పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువైనందున వీటి నివారణకు పంటకాలంలో కనీసం 5-8 సార్లు పురుగు మందులను పిచికారి చేయాలి.

పచ్చదోమ: వీటి పిల్ల, తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకులు మొదట దొనెలుగా ముడుచుకొని లేత పసుపు రంగులోకి మారి అంచులు ఎర్రబడి క్రమేపి ఎండి రాలిపోతాయి. పైరు ఎదుగుదల క్షీణించి మొగ్గలురాక దిగుబడి తగ్గుతుంది. పైరు లేతదశ నుంచి పంట చివరి దశవరకు ఈ పురుగు ఆశిస్తుంది. ఆకులపై నూగు తక్కువ ఉన్న పత్తి రకాల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది.



పురుగులు రసంపీల్చడంతో ముడుచుకున్న ఆకులు

నివారణ చర్యలు

★ పచ్చ దోమను తట్టుకునే నూగు ఎక్కువగా ఉన్న బీటీ వంగడాలను ఎంచుకొని సాగు చేయాలి.

★ ఇమిడాక్లోప్రిడ్ లేదా థయామిథాక్సామ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తడం వల్ల 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు

★ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి పెరుగుతుంది.

★ పత్తిలో అంతరపంటగా పెసర, మినుము, సోయాచిక్కుడు, అలసంద, వంటి పంటలను సాగు చేయడంవల్ల మిత్ర పురుగులు బాగా వృద్ధి చెంది కొంతమేర పచ్చదోమ నియంత్రణకు దోహదపడుతాయి.

★ తొలిదశలో రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతి పాటించాలి.

★ కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండానికి మందు పూత పద్ధతి ద్వారా పచ్చదోమను ఎటువంటి పురుగు మందులు చల్లకుండా 70-80 రోజుల వరకు అదుపు చేయవచ్చు.

★ 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.


★ పచ్చదోమకు ఎర పంటగా బెండను అక్కడక్కడ వేయాలి.

★ పత్తి పంట చుట్టూ జొన్నను రక్షణ పంటగా 2-3 వరుసలలో ఒత్తుగా వేయాలి.

★ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, దుగ్గొండి

పెసర సాగులో యాజమాన్యం



చిత్త పురుగు తొలిచిన ఆకులు

వర్షాధారం కింద పెసర సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నీటి తడులను ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ సూచించారు.

పెసరకు 20-25 రోజులకు ఒక తడి ఇవ్వాలి. మళ్లీ 40-45 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అందించాలి. పెసరకు తామర పురుగు, చిత్త పురుగు, తెల్లదోమ ఆశించవచ్చు. ఒక్కోసారి పొగాకు లద్దెపురుగు ఆశించవచ్చు. చిత్తపురుగులు పైన ఉండే రెండు ఆకులను ఆశిస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు నివారించకపోతే 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోతాయి. నివారణకు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఎసిఫేట్ పిచికారి చేయాలి.

★ తామర పురుగుల నివారణకు 1.5 మి.లీ., ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఈ పురుగులు తొలిదశలో లేత ఆకులపై వృద్ధి చెంది ఆకుల అడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. వీటివల్ల ఆకుముడత వైరస్ వ్యాప్తి చెందుతుంది. తెల్లదోమ నివారణకు 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ పిచికారి చేయాలి. ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతే కాకుండా ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాధిని వ్యాపింపచేస్తాయి. పొగాకు లద్దెపురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలను ఉపయోగించాలి. ఎకరాకు ఎన్‌పివి 200 ఎల్.ఇ ద్రావణాన్ని సాయంకాలం పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)

జిల్లాలో పాఠశాలలు :	చదువుతున్న విద్యార్థులు :	జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు :	చదువుతున్న విద్యార్థులు :	ఇంటి వద్ద ఉండే పిల్లలు :
1,439	2,12,440	1,889	95,133	1,06,427

రుబెల్లాపై కనిపించని సన్నద్ధత!



మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్





మహబూబ్‌నగర్ వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రచార సామగ్రి

- క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు కరవు
- తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాల్లో గందరగోళం
- జిల్లాకు చేరుకున్న వ్యాక్సిన్

తట్టు.. రుబెల్లా వ్యాధులను నిర్మూలించడానికి కొత్తగా మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ తీసుకు వస్తున్నారు.. దీని అమలుకు జిల్లా, మండల స్థాయి వరకు కేవలం అధికారులు.. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది.. పాఠశాలల యాజమాన్యాలకు సమావేశాలు ఏర్పాటు చేశారు.. కాని క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం మరిచారు.. కనీసం కొత్త వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించే కరపత్రాలను సైతం పాఠశాలలకు ఇవ్వలేదు.. దీంతోపాటు కొన్ని పాఠశాలల విద్యార్థులకు వ్యాక్సిన్ వేయాలా వద్దా అని తల్లిదండ్రుల నుంచి సమ్మతి పత్రం తీసుకోవాలని పంపించారు.. ఇటు తల్లిదండ్రులకు... అటు ఉపాధ్యాయులకు వీటిపై అవగాహన లేక కొంత గందరగోళ పరిస్థితులు ఉన్నాయి... మరో వారం రోజుల్లో కార్యక్రమం ప్రారంభిస్తున్న నేపథ్యంలో పరిస్థితులు ఇలాగే ఉంటే కార్యక్రమం అమలులో అధికార యంత్రాంగానికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి..

- న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు బాలలకు మిజిల్స్ రుబెల్లా టీకా వేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న టీకాపై రకరకాల ప్రచారాలు బయట సాగుతున్నాయి. దీనిని అడ్డుకట్ట వేసేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోలేదు. టీకా వేయడం కారణంగా పిల్లలకు లాభం తప్ప నష్టం లేదనే విషయాన్ని వివరించలేకపోయారు. కేవలం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాలల యాజమాన్యాలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి వదిలేశారు. వీరు క్షేత్రస్థాయిలో టీకా గురించి అవగాహన కల్పించలేదు. కనీసం టీకాకు సంబంధించిన అవగాహన కల్పించే కరపత్రాలను సైతం క్షేత్రస్థాయిలోకి వెళ్లలేదు. ప్రధానంగా పాఠశాలల్లో అసలు కనిపించడం లేదు. పూర్తి స్థాయిలో అవగాహన లేక తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు సైతం కొంత ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. మరో వారం రోజుల్లో ఈ కార్యక్రమం అమలు అవుతున్న నేపథ్యంలో ఇలాంటి పరిస్థితులు జిల్లాలో ఉన్నాయి.

సమ్మతి పత్రంపై.. : మిజిల్స్ రుబెల్లా టీకా కొత్తగా తీసుకువస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రుల నుంచి సమ్మతి పత్రం తీసుకోవాలని వైద్య, ఆరోగ్యశాఖ భావించింది. కొన్ని పాఠశాలలకు వీటికి సంబంధించిన పత్రాలను సైతం పంపించారు. అయితే చాలా మంది తల్లిదండ్రులు వద్దని రాసి పంపుతున్నారు. దీంతో వ్యాక్సిన్ ఇచ్చే సమయంలో సమస్యలు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. తల్లిదండ్రులు వద్దని రాసి ఇచ్చిన పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలల యాజమాన్యాలు టీకా ఇప్పించరు. ఫలితంగా ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరదు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో సమ్మతి పత్రం తీసుకోవాల్సిన అవసరం లేదని, అందరికీ టీకాలు వేయాలని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే కొన్ని పాఠశాలలకు సమ్మతి పత్రాలు ఇవ్వడంతో వాటిపై తల్లిదండ్రులు వద్దని రాసి ఇచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు వ్యాక్సినేషన్ సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారా అనేది అందరిలో ఆసక్తి నెలకొంది.

> **సమ్మతి పత్రం వద్దని ఆదేశాలు :** మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ పిల్లలకు వేయాలా? వద్దా? అనే విషయంపై తల్లిదండ్రుల నుంచి సమ్మతి పత్రం తీసుకోవద్దని ఆదేశాలు వచ్చాయి. ఫలితంగా ఎవరి వద్దా తీసుకోవడం లేదు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల ప్రతి బాల,బాలికలకు టీకా ఇస్తాం. ప్రచార సామగ్రి పంపిణీ చేశారని అధికారులు చెప్పారు. వెళ్లలేదనే విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చింది. వెంటనే పంపించేందుకు చర్యలు తీసుకుంటాం.
>
> ***-డా.హరిశ్చంద్రారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, మహబూబ్‌నగర్***

రాష్ట్రం నుంచి ఆలస్యం : ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను ప్రవేశ పెడుతోంది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన ప్రచార సామగ్రి నెల, రెండు నెలల ముందే జిల్లాకు రావాలి. కాని ఇప్పటి వరకు కూడా పూర్తిస్థాయిలో ప్రచార సామగ్రి రాలేదు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆహ్వాన పత్రాలు సైతం రాలేదు. బుధవారం జిల్లాకు తల్లిదండ్రులకు సమ్మతి తెలిపే కరపత్రాలు వచ్చాయి. కేవలం 30 నుంచి 40 శాతం పాఠశాలలకు మాత్రమే ఇప్పటి వరకు వీటి పంపిణీ చేశారు. మిగిలిన పాఠశాల స్థాయికి పంపిణీ చేసేందుకు సమయం సరిపోని పరిస్థితి ఉంది. ఇదివరకు జిల్లాస్థాయిలో ప్రచార సామగ్రి ముద్రించేవారు. ప్రస్తుతం రాష్ట్రం నుంచే అన్ని ముద్రణ చేసి సరఫరా చేస్తుండడంతో జిల్లాకు వచ్చేందుకు ఆలస్యం అయింది.

2.52 లక్షలు టీకాలు వచ్చాయి : ఈ నెల 17 నుంచి మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను పిల్లలకు ఇవ్వనున్నారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం సిద్ధం చేసి ఉంచింది. దీనికి సంబంధించి జిల్లాకు 4.66 లక్షల టీకాలు జిల్లాకు అవసరమవుతాయి. ఇప్పటికే 2.52 లక్షల టీకాలు జిల్లాకు వచ్చాయి. వాటిని వివిధ స్టోరేజ్ పాయింట్‌లకు అధికారులు పంపించారు. కార్యక్రమం ప్రారంభమైన వెంటనే మిగతా టీకాలు జిల్లాకు వచ్చే అవకాశం ఉంది.

పేదలకే పథకాలు వర్తింపజేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వడ్ల శేఖర్

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ప్రభుత్వ రుణాలు పేద విశ్వ బ్రాహ్మణులకే వర్తించేలా లబ్ధిదారులను ఎంపిక చేయాలని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ వడ్ల శేఖర్ అన్నారు. గురువారం సాయంత్రం మహబూబ్‌నగర్‌లోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులవృత్తిపై ఆధారపడిన విశ్వబ్రాహ్మణులు పల్లెల్లో చాలామంది ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ పనిముట్ల తయారీ పూర్తిగా తగ్గిపోయిందని ఫలితంగా ఇతర ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారని అన్నారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లాకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలందించేందుకు ప్రభుత్వం రూ.8 కోట్లను కేటాయించిందని తెలిపారు. మండల పరిధిలో ఉన్న విశ్వబ్రాహ్మణులు సమష్టిగా ఉంటూ పేదవారికి అండగా నిలిచేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్కొండ బ్రహ్మం, నర్సింహాచారి, తిమ్మసానిపల్లి బ్రహ్మం, దేవరకద్ర బాలస్వామి, విశ్రాంత ఎంపీడీఓ వి. నారాయణచారి, పాండు, వాసు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సహకారం అందిస్తే తరాలు బాగుపడతాయి



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : సామాజిక సమస్యలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి సంస్థలు సహకారం అందిస్తే కొన్ని తరాలు బాగుపడే అవకాశం ఉందని ఎస్పీ రెమారాజేశ్వరి కోరారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో జోగినుల జీవనోపాధి కోసం స్నేహ ఫామ్స్ ప్రైవేట్ లిమిటేడ్ సహకారంతో కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జోగినుల పరిస్థితులు చూసి వారికి జీవనోపాధి కల్పించేందుకు కుట్టు శిక్షణ ఇప్పించడం జరిగిందని అన్నారు. వారికి సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. చేయని తప్పునకు శిక్ష అనుభవించే వారికి సహాయం అందించాలనే ఆలోచనతో ఇలా చేయడం జరిగిందని అన్నారు. జనశిక్ష సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణతోపాటు వారికి అక్షరాలు నేర్పించామని చెప్పారు. ఇరవై మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌లు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో స్నేహ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రామేశ్వర్‌రెడ్డి, జోగిని వ్యవస్థ నివారణ కమిటీ అధ్యక్షురాలు హాజమ్మ, జనశిక్షణ సంస్థ డైరెక్టర్ సుబ్బారెడ్డి, డీఎస్పీ భాస్కర్, ఆర్ఐలు వీరేష్, దిలీప్, ఎస్ఐలు శ్రీనివాస్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఈత కొలనుకు సౌరవిద్యుత్తు ప్లాంటు కేటాయింపు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలోని డీవైఎస్‌ఏ క్రీడా ప్రాంగణంలోని ఈత కొలనుకు సౌరవిద్యుత్తు ప్లాంటును మంజూరు చేస్తూ తన నిధుల నుంచి రూ.8.70లక్షలను జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మంజూరు చేశారని డీవైఎస్‌వో సత్యవాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో ఈత కొలను నిర్వహణకు వేలల్లో విద్యుత్తు బిల్లులతోపాటు, ఇతర కెమికల్ తదితరాలకు వ్యయం చాలా అవుతోందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా తన నిధుల నుంచి 15కిలోవాట్ సామర్థ్యం గల సోలారు ప్లాంటును మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈత క్రీడా సర్టిఫికెట్లు ఉన్నత విద్య, ఉద్యోగాల్లో క్రీడా కోటా రిజర్వేషన్లు వర్తిస్తాయని, కేటగిరీ-1 కింద జిల్లా కేంద్రంలోని ఈత కొలనును చేర్చి నిధులు కేటాయించారని తెలిపారు. క్రీడాకారులు ఈ ఈతకొలనును సద్వినియోగం చేసుకొని జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆమె కోరారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌లో విజేతగా నిలవాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రాజేంద్రప్రసాద్

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీలో ప్రతిభ చాటి విజేతలుగా నిలవాలని సాఫ్ట్‌బాల్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం స్టేడియం మైదానంలో సబ్‌జూనియర్స్ జిల్లా బాల,బాలికల జట్ల ఎంపిక ప్రక్రియను ప్రారంభించి మాట్లాడారు. చదువుతోపాటు ఇష్టమైన క్రీడలో రాణించాలన్నారు. చిన్నప్పటి నుంచే క్రీడల్లో రాణిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని జాతీయస్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటితే ఉన్నత విద్య, ఉద్యోగాల్లో క్రీడా కోటా వర్తిస్తుందని గుర్తుచేశారు. ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని చదువుల్లోనూ చురుకుగా ఉంటారని పేర్కొన్నారు. గతంలో సాఫ్ట్‌బాల్‌లో జిల్లా క్రీడాకారులు విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఈ నెల 19 నుంచి 21 వరకు రాష్ట్రస్థాయి టోర్నీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రామాంజనేయులు, రాజేశ్వర్, కోచ్ సాదిక్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, రాఘవేందర్, మేరీపుష్ప, రమాదేవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల నిరసన


మహబూబ్‌నగర్(వ్యవసాయం), న్యూస్‌టుడే : విద్యుత్తు కార్మికులకు అందాల్సిన పీఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు, కార్మికులు గురువారం జిల్లా కేంద్రంలోని విద్యుత్‌భవన్ ముందు నిరసన తెలిపారు. ఎస్పీఎంల నిరసనలో భాగంగా వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో జిల్లా ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి అంబదాస్, 1104 ఉద్యోగ సంఘం ఛైర్మన్ రాంచందర్‌నాయక్, డివిజన్ అధ్యక్షుడు స్వామి, తదితర నాయకులు కార్మికుల సమస్యలను విద్యుత్తు సంస్థలు వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ రాముడును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కొనసాగింది.

పాలమూరులో వెంకయ్య





కల్వకుర్తి : ప్రసంగిస్తున్న వెంకయ్య, పక్కన భాజపా నేత ఆచారి.. ఓ రైతు ఇంట్లో కాళ్లు కడుగుతూ..



కొత్తకోట : 1991లో నంద్యాల ఎన్నికల ప్రచారానికి వెళుతూ కొత్తకోటలో ఆగిన అగ్ర నేతలు

భారత ఉప రాష్ట్రపతిగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు భాజపా నేతగా, కేంద్ర మంత్రిగా పాలమూరు జిల్లాలో పలుమార్లు పర్యటించారు.. స్థానిక నేతలతో అనుబంధం ఉన్న ఆయన పార్టీ కార్యకలాపాలతోపాట ు నాయకుల వ్యక్తిగత కార్యక్రమాలకూ హాజరయ్యారు.

– న్యూస్‌టుడే బృందం



కొత్తకోట : మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి ఇంట్లో వెంకయ్య



మహబూబ్‌నగర్ : భాజపా నేత బురుజు రాజేందర్‌రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై భోజనం చేస్తున్న వెంకయ్యనాయుడు

అన్ని పాఠశాలల్లో సైన్స్ సదస్సులు నిర్వహించాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే : అన్ని పాఠశాలల్లో సైన్స్ సదస్సులు నిర్వహించాలని ఎస్‌ఈఆర్‌టీ రాష్ట్ర డైరెక్టర్ కేసీ కుమారి జిల్లా అధికారులకు సూచించారు. గురువారం ఆమె హైదరాబాద్ నుంచి జిల్లా అధికారులతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సైన్స్ సదస్సులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ప్రతి పాఠశాలకు ఇద్దర్ని ఎంపిక చేయాలన్నారు. ప్రతిభ ఆధారంగా మండల, డివిజన్, జిల్లాస్థాయికి ఎంపిక చేయాలన్నారు. ప్రేరణ అవార్డులకు ఈ నెల 15 తుది గడువు అన్నారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు ఇందుకు అర్హులన్నారు. తరగతికి ఒకరు చొప్పున పాఠశాలకు 5 మందిని ఎంపిక చేసి పాఠశాలకు 5 ప్రాజెక్టులు తయారు చేసి జిల్లా సైన్స్‌ఫోరంలో ప్రజంటేషన్ చేయాలని సూచించారు. 400 మంది విద్యార్థులకంటే ఎక్కువగా ఉన్న పాఠశాలలు అటల్ ల్యాబ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి, డీఎస్‌వో శరత్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు త్వరలో ప్రకటన

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలోని 86 అంగన్‌వాడీ కార్యకర్త (టీచర్), 226 ఆయా పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ వెలువరించాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన జిల్లా సంక్షేమాధికారి గోవిందరాజులు, సీడీపీవోలు, పర్యవేక్షకులతో అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులు ఖాళీలు, పోస్టుల భర్తీపై సమీక్షించారు. పోస్టుల భర్తీతో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం, ప్రాథమిక పూర్వ విద్యను అందించడంలో ఎదురయ్యే ఆటంకాలు అధిగమిస్తామన్నారు. ఎవరూ దళారులను ఆశ్రయించవద్దని, పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లను పాటిస్తూ నియామక ప్రక్రియ ఉంటుందన్నారు.



అంగన్‌వాడీల వివరాలు సేకరిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

సమీకృత భవన నిర్మాణంపై సీఎస్ సమీక్ష

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో ప్రభుత్వ అధికారుల సమీకృత భవన నిర్మాణానికి స్థల పరిశీలన, భూ సేకరణపై గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ.సింగ్ జిల్లా అధికారులతో దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీకృత భవన నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. స్థల పరిశీలన, భూ సేకరణ పూర్తయితే సమీకృత భవన నిర్మాణం ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. వేగవంతంగా స్థల సేకరణ చేపట్టి నివేదికలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ కలెక్టరేట్ సమీకృత భవన నిర్మాణానికి జిల్లా కేంద్రానికి సమీపంలోని పాలకొండ సర్వే నంబరు 279లో స్థలం గుర్తించామన్నారు. ఈ ప్రాంతంలో పది ఎకరాల ప్రభుత్వ భూమి, ఎనిమిది ఎకరాల అసైన్డ్ భూమి ఉందన్నారు. మరో నాలుగు ఎకరాలు కొనుగోలు చేసినట్లయితే భవన నిర్మాణానికి అనువుగా ఉంటుందన్నారు. రాష్ట్ర కమిటీ కూడా ఈ స్థలాన్ని పరిశీలన చేసిందన్నారు. ఈ సమావేశంలో జేసీ శివకుమార్‌నాయుడు, డీఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ ఏఈ విష్ణుముకుంద్, డీఈ ఆనంద్, ఈఈ ప్రవీణ్‌రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ-పాస్ విధానంలో పాలమూరు ఆదర్శం

వీసీలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ.ఆనంద్

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ-పాస్ విధానంలో ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేయడంలో పాలమూరు ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ.ఆనంద్ జిల్లా అధికారులను అభినందించారు. గురువారం ఆయన హైదరాబాదు నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడు, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు భిక్షపతి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శారదాప్రియదర్శిని, జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ-పాస్ విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా మహబూబ్‌నగర్ జిల్లాలో చేపట్టి విజయం సాధించిన నేపథ్యంలో వచ్చే నెల నుంచి ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో ఈ పాస్ విధానాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ పాస్ విధానంలో డీసీఎస్‌వో పర్యవేక్షణ, పనితీరు చాలా బాగుందని కితాబు ఇచ్చారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కింద జిల్లాలోని 33 రైసుమిల్లులకు కేటాయించిన 71,415 మెట్రిక్‌టన్నుల ధాన్యానికి గాను 48,562 మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాలన్నారు. జేసీ శివకుమార్‌నాయుడు మాట్లాడుతూ సీఎంఆర్ సేకరణ 70శాతం పూర్తి అయిందన్నారు. ఈ-పాస్ విధానం వందశాతం అమలుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హరి, స్వప్న, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.